విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

మంగళవారం 18 నవంబరు 2025 8 పేజీలు

ఆత్మీయ కలయికతో పార్టీ శ్రేణుల్లో
నూతన ఉత్తేజం

ఆహ్లాదకరంగా కమ్యూనిస్టు కుటుంబం వనభోజనాలు : జి ఈశ్వరయ్య

విశాలాంధ్ర-విజయవాడ: భారత కమ్యూనిస్టు పార్టీ 58వ డివిజన్ ఆధ్వర్యంలో నగర కార్యదర్శివర్గ సభ్యులు కె.వి.భాస్కరరావు అధ్యక్షతన నున్న వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన కమ్యూనిస్టు కుటుంబ సభ్యుల ఆత్మీయ వనభోజనాలు కార్యక్రమం ఆహ్లాదకరంగా సాగింది. కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ పార్టీ సభ్యులను ఒక కుటుంబ సభ్యులుగా భవిస్తూ భాస్కరరావు ప్రతి సంవత్సరం ఈ వనభోజనాలు ఏర్పాటు చేయడం శుభపరిణామన్నారు. ఈ కార్యక్రమానికి నిత్యం ప్రజా క్షేత్రంలో అనేక ఉద్యమాలు, ప్రజాసమస్యలతో మరియు వ్యక్తిగత సమస్యలతో సహజీవనం చేస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎటువంటి అలమరికలు లేకుండా వారివారి హోదాలను, వయసును పక్కనపెట్టి ఆహ్లోదకరమైన వాతావరణంలో ఎంతో ఉత్సహంగా పాల్గొవడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడంతో నాయకునికి, కార్యకర్తకు మంచి అనుభందం ఏర్పడి పార్టీ పటిష్టతకు ఎంతగానో తోర్పడుతుందని పేర్కొన్నారు. సీపీఐ ఎన్టీఆర్ జిల్లా, నగర కార్యదర్శి దోనేపూడి శంకర్, జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ కుల,మతాల కుమ్ములాటలు ఉన్న ఈ రోజులలో ఈ వనభోజనాలు అందరిని కలుపుకొని సామరస్యం వాతావరణలో నిర్వహించడం మంచి తరుణమన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ద్వారా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నూతనోత్తేజాన్ని నింపిందని, సామాన్య కార్యకర్తలతో మమేకం అవడమే కాకుండా వారి కష్ట,నష్టాలలో నాయకులు అండగా ఉంటారని ఒక భరోసా ఏర్పడుతోందన్నారు. ఈ సందర్భముగా -మిగతా 2 లో ...

ప్రైవేటుపై చర్యలు తీసుకోవాలి

పరుచూరి రాజేంద్ర

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రాష్ట్రంలో ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు నిబంధనలు పాటించకుండా ప్రజల జీవితాలతో ప్రాణాలతో చెలగాటమాడుతు న్నాయని, వరుస ప్రమాద ఘటనలు జరుగుతున్న రవాణా శాఖ అధికారులు పర్యవేక్షణ కొరవడిందని ఏదైనా ప్రమాదం జరిగినటువంటి సమయంలో ఒకటి రెండు రోజులు రవాణాశాఖ అధికారులు మొక్కుబడిగా తనిఖీలు చేస్తూ ప్రైవేట్ ట్రావెల్స్ ఇచ్చేటటువంటి మామూళ్ల మత్తులో జోగుతున్నారని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు విమర్శించారు. గుంటూరు కొత్తపేట మల్లయ్య లింగం భవన్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో రాజేంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రంలో పలు ప్రయివేటు విద్యాసంస్థలు, స్కూల్స్ కాలేజీ బస్సులు నిబంధనలు పాటించకుండా ఫిట్నెస్ లేని కాలం చెల్లిన బస్సులను, అధిక సంఖ్యలో పిల్లలను తరలించడమే కాక అతి వేగంతో పిల్లలు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వారిపై ప్రభుత్వం తక్షణమే సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన ట్రావెల్స్ యాజమాన్యాలు , నిర్లక్ష్యం చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అనుమతులు లేకుండా, ఫిట్నెస్ సర్టిఫికెట్‌లు లేని వాహనాలతో ప్రజల ప్రాణాలతో ఆటలు ఆడుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలపై ప్రభుత్వం ప్రత్యేక దళాలతో తనిఖీలు జరిపి, చట్టపరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని అన్నారు. ప్రజల ప్రాణ భద్రతను కాపాడే బాధ్యత రవాణా శాఖ, పోలీసు శాఖలపై ఉందని, ఈ రెండు శాఖలు సమన్వయంతో పనిచేయాలని, నిర్లక్ష్యం చేసిన అధికారులపై శాఖపరమైనచర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం కార్పొరేట్ విద్యాసంస్థల వారిపై ఉదాసీనంగా వ్యవహరించకుండా కఠినమైన రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా అమలు చేయాలని కోరారు. ప్రైవేట్ ట్రావెల్స్ లాభాల కోసం ప్రజల ప్రాణాలను పణంగా పెడుతున్నాయి. ప్రభుత్వం ఇకనైనా మేలుకొని -మిగతా 2 లో ...

రైల్వే సమస్యలు పరిష్కరించండి

˜రైల్వే జీఎంను కోరిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు



విశాలాంధ్ర-నరసరావుపేట : పల్నాడు జిల్లా పరిధిలోని పలు రైల్వే సమస్యలను పరిష్కారించాలని సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవను టీడీపీ ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు. సికింద్రాబాద్‌లో జీఎంను కలిసి సోమవారం వినతిపత్రాన్ని సమర్పించారు. ప్రధానంగా పెదకూరపాడులోని ఎల్‌సీ నెం.27, సత్తెనపల్లిలోని ఎల్‌సీ నెం.40, పిడుగురాళ్ల మండలం, తుమ్మలచెరువు వద్ద ఎల్‌సీ నెం.81 వద్ద మంజూరైన రైల్వే ఓవర్ బ్రిడ్జి(ఆర్‌ఓబి) నిర్మాణానికి టెండర్లు త్వరగా -మిగతా 2 లో ...

డిజిటల్ అరెస్టుల నియంత్రణకు
'సైబర్ సురక్ష'

సరికొత్త కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ శ్రీకారం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): సైబర్ నేరాలు అరికట్టేందుకే సైబర్ సురక్ష అనే సరికొత్త కార్యక్రమానికి నాంది వేశామని విజయవాడ సీపీ రాజశేఖరబాబు అన్నారు. సోమవారం కమిషనరేట్ కార్యాలయంలో సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్ నేరాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలలో ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ మరో ముందడుకు వేసింది. ఈ సందర్భంగా రాజశేఖరబాబు మాట్లాడుతూ బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు, ప్రజల్లో -మిగతా 2 లో ...

గిరిజన సంక్షేమానికి పెద్దపీట

బడ్జెట్‌లో రూ.14,956 కోట్లు కేటాయింపు : మంత్రి సత్య కుమార్ యాదవ్

విశాలాంధ్ర-విజయవాడ : అన్ని రంగాల్లో వెనుకబడిన గిరిజనుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ నూతన చైర్మన్‌గా సోళ్ల బొజ్జి రెడ్డి, సభ్యులు సోమవారం ఆర్ అండ్ బీ బిల్డింగ్స్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అనంతరం స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో గిరిజన సంస్కృతి, సంప్రదాయాలతో కూడిన అభినందన సభకు ముఖ్య అతిథిగా మంత్రి -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

ఆత్మీయ కలయికతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం

డివిజన్ కార్యదర్శి ఎం.గుర్నాధం మాట్లాడుతూ 5 ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ఆతిధ్యం స్వీకరించిన ప్రతిఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలియజేసి అతిధులకు చిరు సత్కారం చేశారు. . ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శివర్గ సభ్యులు బుట్టి రాయప్ప, తాడి పైడయ్య, కొట్టు రమణారావు, మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్సులు ఓర్సు భారతి, పంచదార్ల దుర్గంబ, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నాయకులు ఆర్.పిచ్చయ్య డివిజన్ పార్టీ నాయకులు టి.బ్రహ్మాజీ, ఎస్.కె.రహీమ్, సిహెచ్.గురవయ్య, మహిళా సమాఖ్య నాయకులు నాగూర్ బి, కె.వి.నిర్మల, గృహలక్ష్మి, రాణి, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రైవేటుపై చర్యలు తీసుకోవాలి

కఠినమైన నిబంధనలు అమలు చేయాలి. ప్రజల ప్రాణ భద్రతను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని రాష్ట్రంలో నిబంధనలకు విరుద్ధంగా స్లీపర్ బస్సులను నడుపుతున్నారని నిబంధనలకు విరుద్ధంగా 15 అడుగుల ఎత్తులో సీట్లను నిర్మించడం వల్ల ఇరుకుగా ఉండటం వలన ప్రమాద సమయాల్లో ప్రజలు అత్యవసర మార్గాల ద్వారా బయటకొచ్చే పరిస్థితులు లేకపోవడం వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఫిట్నెస్ లేకుండా బస్సులు నడుపుతున్న డ్రైవర్లకు సరైన నైపుణ్యం లేకపోయినా తక్కువ జీతాలకు వస్తున్నారని ఉద్యోగాలు ఇవ్వడంతో పాటుగా పండుగ సమయాల్లో ప్రైవేట్ ట్రావెల్స్ ఇష్టానుసారంగా నిబంధనలకు విరుద్ధంగా రేట్లు అనిపించుతున్నాయని పర్యవేక్షించవలసినటువంటి అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారని ఇంత ఘటన జరిగినా కనీసం రవాణా శాఖ మంత్రి పర్యవేక్షణ చేయకపోవడం సంబంధిత అధికారులతో చర్చించకపోవడం సరికాదన్నారు. ఇటువంటి ప్రమాదాలు జరిగిన సమయంలో మాత్రమే మంత్రులు అధికారులు ప్రెస్ మీట్లు పెట్టి మీడియా ద్వారా ప్రజలకు ఏదో చేస్తున్నాం చర్యలు తీసుకుంటామని చెప్తున్నారు తప్ప ఆచరణలో అవేమీ జరగడం లేదన్నారు. చైనా తరహాలో ప్రైవేటు స్లీపర్ బస్సులను రాష్ట్రంలో సీజ్ చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జంగాల చైతన్య, షేక్ వలి, నగర కార్యదర్శి మరియదాసు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శశి పాల్గొన్నారు.

రైల్వే సమస్యలు పరిష్కరించండి

పిలిచి, ప్రాజెక్టులను పట్టాలెక్కించాలని కోరారు. బెల్లంకొండలోని ఎల్‌సీ నెం.53 వద్ద ఆర్ఓబీని మంజూరు చేయాలని కోరారు. గిరిజవోలు, మేరికపూడి గ్రామాల మధ్య ఉన్న ఎల్‌సీ నెం.గేట్ 294ను ప్రస్తుత స్థానం నుంచి 150 మీటర్లు ప్రక్కకు తరలించాలని అభ్యర్థించారు. మాచర్ల రైల్వే స్టేషన్ వెనుక భాగంలో ఫుట్‌పాత్ నిర్మాణం చేయాలని, కాలువ నిర్మాణం, ఆర్‌అండ్‌బీ రోడ్ నుంచి మాచర్ల రైల్వే స్టేషన్ వరకు దెబ్బతిన్న రహదారికి మరమ్మతులు నిర్వహించాలని కోరారు. పల్నాడు జిల్లా ప్రజలను ప్రభావితం చేస్తున్న కీలకమైన ఈ రైల్వే సంబంధిత సమస్యలపై దృష్టి సారించి త్వరితగతిన పరిష్కారానికి సహకరించాలన్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయలు కోరిక మేరకు రైల్వే జీఎం సానుకూలంగా స్పందించారు.

డిజిటల్ అరెస్టుల నియంత్రణకు

'సైబర్ సురక్ష'

అవగాహన తీసుకువచ్చే విధంగా సైబర్ సురక్ష పేరుతో నెల రోజుల పాటు ప్రజల్లో అవగాహన కోసం వివిధ కార్యక్రమాలు చేపడతామన్నారు. సైబర్ చట్టలపై తర్ఫీదు పొందిన సిబ్బందికి వారు సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్ తదితర నేరాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రజలకు ఏవిధంగా అవగాహన కల్పించాలి అనే విషయం గురించి దిశా నిర్దేశం చేశారు. సైబర్ చట్టాలపై తర్ఫీదు పొందిన 227 మంది సిబ్బంది నగరంలో ఉన్న 227 బ్యాంకులకు వెళ్లి ఆ బ్యాంకులోని అధికారులతో కలిసి బ్యాంకుకు వచ్చే ఖాతాదారులకు సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టులపై అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్‌లో దాదాపు 10 వేల సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా సురక్ష డివైస్ అని ప్రతి దేవాలయం, చర్చ్, మసీదులలో కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేరం చేసిన నేరస్థుడు కనీసం నాలుగు సీసీ కెమెరాల్లో అతని కదలికలను గుర్తించేందుకు ఉందని గర్వంగా చెప్పుకునే అవసరం ఉందన్నారు. 30నుండి 40శాతం వరకు క్రైమ్ రేట్ తగ్గిందన్నారు. ఎన్నడూ లేని విధంగా 80శాతం రకవరీ ఉందన్నారు. సైబర్ నేరాలు వివిధ రూపాలలో జరుగుతున్నాయని, పోలీసు పరంగా ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. నేరగాళ్లు కొత్త ఎత్తులు వేస్తున్నారని చెప్పారు. అపరిచిత వ్యక్తులు ఆసక్తికరంగా చేసే ప్రకటనలు నమ్మి లక్షల్లో డబ్బులు పోగొట్టుకుంటున్నారని చెప్పారు. పెట్టుబడి పై జరిగే మోసాలకు పెద్ద యుద్ధమే చేయాల్సి ఉంటుందన్నారు. వీటిని నివారించేందుకు ఎలా ముందుకు సాగాలనే దానిపై ఆలోచన చేస్తున్నామన్నారు. సైబర్ సురక్ష అనే స్లోగన్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లి సైబర్ నేరగాళ్ల ఆటకట్టిస్తామన్నారు. ఈకార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ కేజీవి సరిత, సైబర్ క్రైమ్ డీసీపీ కృష్ణ ప్రసన్న, రూరల్ డీసీపీ బి.లక్ష్మీ నారాయణ, సీఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమానికి పెద్దపీట

సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్, ఎమ్మెల్యే మిరియాల శిరీష హాజరయ్యారు. ఎస్సీ కమిషన్ సెక్రటరీ చిన్నరాములు, గిరిజన సంక్షేమ డైరెక్టర్ సదా భార్గవి, గిరిజన సంక్షేమ విభాగం సిబ్బంది, గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుమలేష్ మృతదేహానికి కోటేశ్వరరావు నివాళి

విశాలాంధ్ర-విజయవాడ: నగరాల కార్పొరేషన్ చైర్మన్ మరిపిళ్ళ తిరుమలేష్ మృతదేహానికి సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పార్టీ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు,నాయకులు కొట్టు రమణారావు తాడి పైడియ్య, మూలి సాంబశివ రావు, సింగరాజు సాంబశివరావు, కె.ఆర్ ఆంజనేయులు, ముని దాము, సిహెచ్ ఎల్వి మారుతిరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

సీఎం బెదిరింపులకు భయపడేదిలేదు

కార్మికులపై పీడీ యాక్ట్ సిగ్గుచేటు... : ఎస్ వెంకటసుబ్బయ్య

విశాలాంధ్ర-విజయవాడ: కార్మికులపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పడం సిగ్గుచేటని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటసుబ్బయ్య మండిపడ్డారు.సోమవారం దాసరి భవన్ నందు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీ కార్మికులు గత సంవత్సర కాలం పైన పోరాడుతున్న వారి సమస్యలు పరిష్కరించకపోగా కార్మికులు పోరాటం చేస్తే పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని ముఖ్యమంత్రి చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని ఇదే ముఖ్యమంత్రి ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం కానీయమని అనేకమార్లు ప్రకటనలు చేసి ఇప్పుడు మాట్లాడుతున్నదేమిటనీ వెంకటసుబ్బయ్య ప్రశ్నించారు. ఉక్కు పార్టీని ఎలాగైనా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టాలని ముఖ్యమంత్రి కృత నిశ్చయముతో ఉన్నాడని అందుకే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలో కార్మికులను అంచలంచలుగా తొలగించుతూ ఇప్పటికీ దాదాపు 5000 మంది కార్మికులను తొలగించారని విశాఖ కర్మాగారాన్ని ముక్కలు ముక్కలుగా 34 ముక్కలు చేసి ఒక్కొక్క ముక్క ఒక కాంట్రాక్టర్కు అప్పజెప్తున్నారని ఇది పక్కా ప్రైవేటీకరణ కాక ఇంకేమిటి అన్నారు. పైగా కార్మికులు తమ రక్త మాంసాలతో నిర్మించుకున్న కర్మగాకారాన్ని నేడు వారి కళ్ళముందే ముక్క చెక్కలు అవుతూ ఉంటే కార్మికులు ఎలా భరిస్తారని వెంకటసుబ్బయ్య ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని నిలబెట్టుకోవాలని కార్మిక వర్గం పట్టుదలతో పోరాటాలు సాగిస్తుందని అలాంటి కార్మిక వర్గంపై పీడియాక్టు పెడతామని బెదిరించడం తగదని ఇలాంటి తాటాకు చప్పుళ్ల బెదిరింపులకు కార్మిక వర్గం భయపడే సమస్య లేదని ఏఐటీయూసీ అనేక పోరాటాలు, త్యాగాలు, బలిదానాలు, రక్త తర్పణలు సాగించిన చరిత్ర తెలుసుకోవాలని సూచించారు. కార్మికులపై ఎటువంటి ప్రయోగాలు చేసిన ఏఐటీయూసీ ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాడుతామని కార్మిక వర్గం ఐక్యముతో ప్రభుత్వం సంగతి చూస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి మూలే సాంబశివరావు, నగర అధ్యక్షులు కేఆర్ ఆంజనేయులు, వీధి విక్రయ దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ .వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటం

ప్రైవేట్ బస్సుల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి : లంకా గోవిందరాజులు డిమాండ్

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్రంలోని ప్రయివేటు ట్రావెల్స్ , ప్రయివేటు విద్యాసంస్థలు ఎటువంటి ఆర్‌టిఎ నిబంధనల్ని పాటించకుండా విద్యార్థుల, ప్రయాణికుల ప్రాణాలతో చేగటం ఆడుతున్నాయని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు లంకా గోవిందరాజులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధలను పాటించకుండా బస్సులను తిప్పుతున్న యాజామాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఈ రోజు ఉదయం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా డిఆర్వో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భముగా గోవిందరాజులు మాట్లాడుతూ రాష్ట్రంలో రవాణా శాఖ మామూళ్ల మత్తులో జోగుతూ, నిద్రాఅవస్థలో ఉన్నదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రయివేటు ట్రావెల్స్ యాజమాన్యాలు ఆర్‌టిఎ నిబంధలనలను బేఖాతరు చేస్తూ విచ్చలవిడిగా వారి దందాను కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా ప్రయివేటు విద్యాసంస్థలు కనీస ఫిట్ నెస్ లేని బస్సులలో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించి, కనీస అనుభవం లేని డ్రైవర్లతో వాహనాలు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుంటే అధికారులు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తూ విద్యారుల భద్రతను ప్రశ్నర్ధకంగా మారుస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణం ప్రయివేటు ట్రావెల్స్, విద్యాసంస్థల బస్సులను, ఇప్పటికప్పుడు తనిఖీ చేసి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న బస్సులను సీజ్ చేసి సంబంధిత యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో యువజన సమాఖ్య నాయకులు ప్రసాదు, సింగంశెట్టి మోహన్ ,ప్రసాదు,గంటా మమత,కరేపు కార్తీక్,గాడి అజయ్, షైనీ తదితరులు పాల్గున్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

గుంటూరు జిల్లా, లక్ష్మీనగర్, 2వ క్రాస్ రోడ్డు, గోరంట్ల నివాసి అయిన **కుంభా ఏడుకొండలు, తండ్రి రామకోటయ్య** వయస్సు 56 కలిగిన విక్రయ దస్తావేజు **డాక్యుమెంట్ నెం. 1595/2014, ది.14-11-2025 ఉదయం 11.00 గం॥**లకు నున్న గ్రామంలో జరుగు వివాహ కార్యక్రమమునకు వెళ్లుటకు నున్న రోడ్డులో ఉన్న పైపుల రోడ్డు దగ్గర బస్సు ఎక్కి ప్రయాణించుచున్నపుడు నా చేతిలో బ్యాగ్ ఉన్నది. కొంత దూరం ప్రయాణం చేసిన తరువాత పాయకాపురం రైతుబజారు దగ్గర వచ్చేసరికి నా ప్రక్కనే పెట్టుకున్న బ్యాగ్ కనిపించలేదు. ఎంత వెతికినా అవి దొరకలేదు. అందులో నా విక్రయ **దస్తావేజు నెం. 1595/2014,** SBI ATM కార్డులు ఉన్నాయి. ఎవరికైనా దొరికినచో పై తెలిపిన అడ్రస్‌కు గాని ఈ క్రింది ఫోన్ నెం.**8074305244**కి తెలియపరచగలరు.

muthoot HOUSING FINANCE

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, సిఐఎన్ నం : యు65922కెఎల్2010పిఎల్‌సి025624 కార్పొరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరిణి క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, టెలి నం : 022-62728517, Email Id: authorised.officer@muthoot.com

అనుబంధం-4 [(నిబంధన 8(1)] స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు- 2002 యొక్క నిబంధన 3 తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృతఅధికారిగా దిగువ సంతకందారు, ఈ కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజుల గడువు పూర్తయిన తర్వాత కూడా రుణగ్రహీత(లు) / హామీదారు(లు) బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పేర్కొన్న నిబంధనల యొక్క నిబంధన 8 తో చదివే చట్టం లోని సెక్షన్ 13 (4) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, కింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నట్లు** రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది.

వ. నం.	ఎల్ఏఎన్/రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి పడిన మొత్తం (రూ.లలో) భవిష్యత్తు వడ్డీ వర్తించును	స్వాధీనత తేదీ
1.	లోన్ ఎక్కౌంట్ నెం. MHFLPROVIJ000005018128 **1.ఎం మోహన్ రావు అలియాస్ మొవ్వా మోహన్ రావు 2.మొవ్వా పోతురాజు 3.ఎం అనిల్ కుమార్ అలియాస్ మొవ్వాఅనిల్ కుమార్**	04-జూన్ 2025	**03-జూన్-2025 నాటికి రూ.7,50,060.22/-**	**15-నవంబరు -2025**
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, చల్లపల్లి ఎస్ఆర్ఓ, చల్లపల్లి మండలం, నడకుదురు గ్రామం & గ్రామ పంచాయతీ, అసెస్‌మెంట్ నం.518, ఆర్.ఎస్. నం.37-1ఎ, డోర్ నం.4-19 వద్ద 420 ఎస్ఎఫ్‌టి నిర్మిత ప్రదేశం కలిగిన ఆర్‌సిసి పైకప్పు భవనంతో పాటు 145.2 చదరపు గజాల విస్తీర్ణపు భూమితో కూడిన ఆస్తి యావత్తు. హద్దులు: తూర్పు: మొవ్వాడి శేష ఆస్తి, దక్షిణం: మున్సిపల్ రోడ్డు, పడమర: మద్దాల మాధవరావు ఆస్తి, ఉత్తరం: మొవ్వా కోటేశ్వరరావు ఆస్తి.			
2.	లోన్ ఎక్కౌంట్ నెం. MHFLPROCHI000005010897 **1.కల్లి అంకరాజు 2. కల్లి బుజ్జి**	14-ఆగస్టు 2025	**08-ఆగస్టు-2025 నాటికి రూ.4,56,509.26/-**	**15-నవంబరు -2025**
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: ఆంధ్రప్రదేశ్, బాపట్ల జిల్లా (పాత గుంటూరు), ఎంవి పాలెం ఎస్ఆర్ఓ,నిజాంపట్నం గ్రామం & మండలం, డి.నం.407/2, డోర్ నం.21-82 నందు 850 ఎస్ఎఫ్‌టి నిర్మిత ప్రదేశంతో నిర్మాణంలో ఉన్న ఆర్‌సిసి పైకప్పు భవనంతో 145.2 చదరపు గజాల విస్తీర్ణపు భూమి కలిగిన ఆస్తి యావత్తు. హద్దులు: తూర్పు: కల్లి ఏడుకొండలు స్థలం, పడమర: గోళాకారం ఏడుకొండలు స్థలం, ఉత్తరం: కల్లి ఏడుకొండలు మిగిలిన స్థలం, దక్షిణం: కన్నా కనకారావు స్థలం.			

ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనా పైన వివరించినట్లుగా డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై భవిష్యత్తు వడ్డీకి గాను **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** చార్జికి లోబడి ఉండునని ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది.

ప్రదేశం: కృష్ణా తేదీ: **18 నవంబరు 2025** సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్ ప్రాంగణంలోని ఈవీఎం గోడౌన్లను నెలవారి తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ సోమవారం తనిఖీ చేశారు. గోడౌన్ సీళ్ళను పరిశీలించి, అక్కడి భద్రత సిబ్బందికి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అనంతరం సంబంధిత రికార్డులు పరిశీలించి రికార్డ్‌లో సంతకం చేశారు.

అనుమతి లేని పార్కింగ్ పార్టీషన్ తొలగింపు

వీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో అనుమతి లేకుండా భవనం, పార్కింగ్ పార్టీషన్లు నిర్మించరాదని నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్ అన్నారు. చీఫ్ సిటీ ప్లానర్ ఆదేశాల మేరకు కార్పొరేషన్ పరిధిలోని అనధికార నిర్మాణాలపై సోమవారం చర్యలు చేపట్టారు. ఈ ప్రక్రియలో కృష్ణాలంక లోని నాయుడుపేట, భవానీపురంలో గుర్తించిన అనధికార పార్కింగ్ పార్టీషన్, పెంట్ హౌస్ తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏవైనా అనధికార నిర్మాణాలు లేదా భవన మార్పులకు అనుమతులు లేకుండా చేపడితే వాటిపై తక్షణ చర్యలు తీసుకోబడతాయని, వీఎంసీ టౌన్ ప్లానింగ్ బృందం నిరంతర పరిశీలన చేపట్టి అనధికార నిర్మాణాలను తొలిగింపు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. నగరలోని భవన యజమానులు, బిల్డర్లు తమ నిర్మాణాలు అనుమతులతోనే చేపట్టాని, లేనిపక్షంలో విధినిర్వహణ చర్యలు తప్పవని హెచ్చరించారు.

సతీష్‌కుమార్ మృతిపై విచారణ జరపాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : బీసీ శాలివాహన సామాజిక వర్గానికి చెందిన రైల్వే సిఐ,(టిటిడి, మాజీ అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్) కె.సతీష్‌కుమార్ మృతి చెందటంపై సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి అండగా ఉంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుమ్మర(శాలివాహన) సంఘం రాష్ట్ర అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సతీష్‌కుమార్ మృతిపై ఇప్పటికే అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ప్రత్యేకంగా వారి కుటుంబ సభ్యులు కుట్రపూరితంగా ఒక పథకం ప్రకారంగా హత్య చేశారని పిర్యాదు చేయటం వలన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కలుగజేసుకుని నిష్పాక్షపాతంగా అన్ని కోణాల్లో సమగ్రత దర్యాప్తు చేయించాలని అందుకోసం సిట్టింగ్ హైకోర్టు జడ్జిచే విచారణ చేయాలని విజ్ఞప్తి చేశారు.

30 నిమిషాల్లో రెండు చైన్ స్నాచింగ్‌లు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): విజయవాడ నగరంలో సోమవారం ఉదయం కేవలం 30 నిమిషాల వ్యవధిలోనే రెండు చైన్ స్నాచింగ్ లు జరిగాయి. అందుకు సంబంధించిన వివరాలు... మధురానగర్ కు చెందిన చందక లక్ష్మీ అనే మహిళ కార్తీక సోమవారం సందర్భంగా ఉదయం నాలుగు గంటలకు బీఆర్టీఎస్ రోడ్డు చివర ఉన్న శివాలయం వద్దకు నడిచి వెళుతుండగా ఇద్దరు యువకులు బైక్ పై వచ్చి ఆమె మెడలోని ఆరు కాసుల బంగారు గొలుసు లాక్కుని పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అదేవిధంగా ఉదయం 4.30 గంటల సమయంలో భవానీపురం స్వాతి రోడ్డు శివాలయం పక్కన కిరాణా షాపు తెరిచి బయట కొబ్బరికాయలు సర్దుకుంటున్న రత్నం అనే మహిళ వద్దకు 30 ఏళ్ల వయసు గల యువకుడు వచ్చి ఆమె మెడలోని 35 గ్రాముల బంగారం చైన్ లాక్కుని మరొక వ్యక్తితో కలిసి బైక్ పై పారిపోయాడు. బాధితురాలు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు వచ్చి ఘటనా స్థలంలో వివరాలు సేకరించారు.

పని చేస్తున్న కంపెనీకే కన్నం

రూ.87 లక్షలు ఉన్న బ్యాగ్‌ను రైలులో చోరీ-పట్టించిన సంకేతిక పరిజ్ఞానం

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టుకోలేరని అంటారు అయితే రైల్వే పోలీసులు అత్యంత చాకచక్యంగా అధునాతన టెక్నాలజితో అతి తక్కువ సమయంలో నిందుతులను పట్టుకొవటంతో పాటు దొంగలించిన 84.50 లక్షల డబ్బును స్వాధీనం చేసుకుని తమకు తామే చాటి అని విజయవాడ జిఆర్‌పి,ఆర్పీఎఫ్ పోలీసులు నిరుపించుకున్నారు. సోమవారం రైల్వే ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో స్వాధీనం చేసుకున్న డబ్బు, నిందుతులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. కేసుకు సంబందించిన వివరాలను రైల్వే డి.ఎస్.పి జి.రతన్‌రాజు వివరిస్తూ గుంటూరుకు చెందిన పౌల్ట్రీఫారంలో మేనేజరుగా పని చేస్తున్న నాగరాజు కార్లం అనే అతను యజమాని అదేశాలు మేరకు విజయనగరంలో ఉన్న కర్లాం బ్రాంచి నుండి రూ 87 లక్షలు నగదు తీసుకుని అక్టోబర్ 31న రైలు నెం.17244(రాయగడ ఎక్స్‌ప్రెస్‌లో బి-1 కోచ్‌లో డబ్బు బ్యాగ్‌ను బెర్త్ కింద పెట్టి ప్రయాణిస్తున్నాడు. రైలు 1వ తేదీ తెల్లవారుజామున విజయవాడకు వచ్చిన తరువాత నిద్ర నుండి మెలుక వచ్చి చూసుకోగా బ్యాగ్ కనిపించలేదు. వెంటనే రైల్వే పోలీసులకు పిర్యాదు చేశాడు.వారు తక్షణం స్పందించి ఉన్నతాధికారుల అదేశాలు మేరకు జి.ఆర్.పి సిఐ జెవి.రమణ అధ్వర్యంలో సిసిటివి పుటేజిని పరిశీలించారు.ఒక వ్యక్తి టోపి,మాస్కు పెట్టుకుని మొకం కనడకుండా అనుమాస్పదంగా బ్యాగ్‌తో వెళ్ళుతున్నట్లు గుర్తించామన్నారు. వెంటనే రైల్వే సిఐ రమణ,ఆర్‌పిఎఫ్ సిఐ ఫతే అలీ బెగ్ అధ్వర్యంలో జిఆర్‌పి,ఆర్‌ఫిఎఫ్ సిబ్బందితో ప్రత్యేక క్రైం పార్టీని ఏర్పాటు చేశామన్నారు. వారు అనేక రకాలుగా ప్రయ్నాలు చేయటంతో పాటు అధునిక టెక్నిలజిని ఉపయోగించుకుని ఒంగోలుకు చెందిన బుదాల అశోక్‌బాబు,బుదాల లలిత్‌ను నిందుతులుగా గుర్తించామన్నారు. గుంటూరుకు చెందిన ఆ పౌల్ట్రీఫారంలో బుదాల లలిత్ అనే వ్యక్తి గత 5 సంలుఐగా పని చేస్తున్నాడని ప్రతి నెల ఇతర ప్రాంతాల నుండి అధిక మొత్తం డబ్బులు తీసుకువస్తున్నారని తమ్ముడు అయిన అశోక్‌బాబుకు చెప్పి వాటిని చోరి చేస్తే అర్ధికంగా స్థిరపడవచ్చు అందు కావలసిన ప్లాన్ సిద్ధం చేయమని చెప్పాడు. దానిలో భాగంగా విశాఖపట్నం నుండి నాగరాజును అనుచరించి విజయవాడలో చోరి చేసి పారిపోయ్యారు.నిందుతులు చిక్కకుండా ఫోన్‌లు వాడకుండా అనేక రకాలు వాహనాల్లో ప్రయాణించారు. ఇక తమను ఎవరు పట్టుకోరు నిర్ధారించుకుని ఆ డబ్బుతో చెన్నై వెళ్ళి స్థిరపడాలనే ఉద్దేశంతో విజయవాడ రైల్వే పార్శిల్ కార్యాలయం వద్దకు రాగానే వారిని అనుసరించిన ప్రత్యేక బృందం అదుపులోకి తీసుకుని తనిఖి చేయగా బ్యాగ్‌లో 84.50 లక్షల డబ్బును స్వాధీనం చేసుకున్నామన్నారు. మిగిలిన డబ్బును నిందుతులు జల్సాలకు వాడుకున్నట్లు అంగీకరించారన్నారు. ఈ కేసులో జిఆర్‌పి క్రైం సిబ్బందిడి.రత్నాకర్, జి.రాజేష్ కుమార్, ఎన్.నరేష్, జి.నరసయ్య,ఆర్‌పిఎఫ్ నుండి ఎస్ఐ మకట్లాల్ నాయక్,ఎమ్.అశోక్ కుమార్, ఎమ్.పార్వతీశం,బి.రామారావు,ఆర్పీఎఫ్ సిఐబి సిఐ మదుసూధన్ ఎంతో చాకచక్యంగా పని చేసి కేసును చేధించారని అందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని వారికి రివార్డులు ఇవ్వాలని తమ ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తున్నామని డిఎస్‌పి తెలిపారు. ఈ సమావేశంతో ఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ సెక్యూరిటీ కమీషనర్ డి.పొన్నుస్వామి,క్రైం సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్టీయూలో కె శ్యామ్, కె.సురేష్‌కు చోటు

విశాలాంధ్ర-విజయవాడ: ఇటీవలే నూతనంగా ఎన్నికైన ఎస్టీయూ ఎన్టీఆర్ జిల్లా శాఖ కార్యవర్గంలో జి కొండూరు మండలం నుంచి కవులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కే.శ్యాం ప్రసాద్ జిల్లా సహధ్యక్షుడు, వెలగలేరు జల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు కొడాలి సురేష్ బాబు కార్యదర్శిగా చోటు లభించిందని ఆ శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.అనుగ్రహ ప్రసాద్ తెలిపారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎమ్. అనంతబాబు , డి శాంతరాజు, ఆర్థిక కార్యదర్శి వి మోహన్ రెడ్డిలతో పాటు తదితర ఉపాధ్యయులు శుభాకాంక్షులు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు, శ్యాంప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో సంఘ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని సమస్యల సాధనలో రాజీలేని పోరాటాలు చేస్తామని ప్రకటించారు.

318 గ్రాముల బంగారం చోరీ

ఐదుగురి అరెస్ట్

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన బంగారం చోరీ కేసులో ఐదుగురిని అరెస్ట్ చేశారు. మచిలీపట్నంలోని పోలీస్‌స్టేషన్‌లో సోమవారం డీఎస్పీ రాజా మాట్లాడుతూ చిలకలపూడి ఇన్‌స్పెక్టర్ ఇటీవల బంగారం చోరీ చేశారని, ఐదు బృందాలతో ఫిర్యాదుపై విచారణ చేపట్టారని, ఐదుగురి అరెస్టు చేశారని అన్నారు. వారిని అంతరాష్ట్ర జిల్లా దొంగలుగా గుర్తించారని, వీరిపై గతంలో అనేక దొంగతనాల కేసులున్నాయని డీఎస్పీ రాజా వెల్లడించారు. నిందితుల వద్ద నుండి రికవరీ చేసిన బంగారాన్ని బాధితులకు అప్పగిస్తామని తెలిపారు. వారిని రిమాండ్‌కు తరలించామని తెలిపారు.

యువతకు ఆదర్శప్రాయుడు చింతమళ్ల : బుట్టి రాయప్ప

విశాలాంధ్ర-విజయవాడ: సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికునిగా పనిచేస్తూ తలవాల్చుకోడానికి గజం స్థలంలేని నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు కల్పించడానికి సీపీఐలో పట్టుదలగా పనిచేసిన ఆదర్శప్రాయుడు చింతమళ్ళ రాముడు అని మాజీ కార్పొరేటర్ బుట్టి రాయప్ప అన్నారు. సోమవారం రాముడు 37వ వర్ధంతి సందర్భంగా నగరంలోని కేదరేశ్వరపేటలోని ఆయన స్మారక స్థూపం వద్ద జరిగిన శ్రద్ధాంజలి కార్యక్రమంలో పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం రాయప్ప మాట్లాడుతూ స్థానిక పార్టీ, యువజన సమాఖ్య నిర్మాణంలో రాముడు కృషి మరువలేనిదన్నారు. మాజీ ఎమ్మెల్యే కె సుబ్బారావు, ఏఐటీయూసి నేత కంటిపూడి సుధాకర్ నాయకత్వంలో తన సహచరుడుగా అందరి అభిమానాన్ని చూరగొన్న ధన్యజీవి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ 34వ డివిజన్ కార్యదర్శి కాళ్ళ చిన్నప్ప, సహాయ కార్యదర్శులు దొడ్డా కుమార్, కాళ్ళ విజయ్, జి ప్రసాద్, సీహెచ్ సైదులు, దొడ్డా కొండ కాటుమాల జోజి, కార్యకర్తలు పాల్గొన్నారు.

యాంత్రీకరణకు ప్రభుత్వం ప్రోత్సాహం

విశాలాంధ్ర-చల్లపల్లి : వ్యవసాయంలో యాంత్రీకరణ ద్వారా రైతులకు ప్రయోజనాలున్నాయనీ, రైతులకు మేలుచేసేలా యాంత్రీకరణకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం చల్లపల్లి మండలం మేకావారిపాలెం సొసైటీలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో కిసాన్ డ్రోన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవసాయంలో యంత్రాల వినియోగాన్ని విశేషంగా ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో రైతురథం పథకం ద్వారా రైతులకు సబ్సిడీపై ట్రాక్టర్లు అందచేసిన విషయం గుర్తుచేశారు. శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం వినియోగించి డ్రోన్ టెక్నాలజీ ద్వారా రైతులకు మేలుచేసేందుకు కృషిచేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో 80శాతం రాయితీపై రైతుల గ్రూపులకు డ్రోన్లు అందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.9.80లక్షల విలువైన డ్రోన్లపై 80శాతం రాయితీ రూ.7.84లక్షలు మినహాయించి సంఘం వాటా రూ.196 లక్షలకే డ్రోన్లు అందిస్తున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం డ్రైనేజీ, సాగునీటిరంగాలను నిర్లక్ష్యం చేసిందనీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినవెంటనే నిధులు మంజూరుచేయించి కాలువల్లో తూటుకాడ, గుర్రపుడెక్క తొలగించటం, తుప్పుపట్టి పాడైపోయిన గేట్లను మార్చి నూతన గేట్లు అమర్చినట్లు వివరించారు. ఈ సందర్భంగా గోపాలమిత్ర ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్, సుబ్రహ్మణ్యేశ్వర గ్రూప్, విహాన్ గ్రూపుల సభ్య రైతులకు డ్రోన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, ఎంపీపీ కోట విజయరాధిక, సొసైటీ చైర్మన్ గుత్తికొండ వంశీకృష్ణ, ఏవో కె.మురళీకృష్ణ, ఎంపీటీసీ మాలెంపాటి శ్రీనివాసరావు, టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

జనగణనలో కులగణన చేపట్టాలి

విశాలాంధ్ర, మచిలీపట్నం : సామాజిక న్యాయం, ఆత్మ గౌరవం కోసం దళిత, గిరిజన, మైనారిటీలపై దాడులను ఖండిస్తూ జనగణనలో కులగణన చేపట్టాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఓడుగు చైతన్యకుమార్ డిమాండ్ చేశారు. జనగణనతో పాటు కులగణన కూడా చేయాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమం చేపట్టింది. అందులో భాగంగా సోమవారం స్థానిక మోదుమూడి శ్రీహరిరావు భవన్లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మ గౌరవం కోసం దేశ వ్యాప్త ఆందోళనలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జాతీయ సమితి పిలుపు ఇచ్చారని, కేంద్రంలో నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చి 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు మితిమీరిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో మతోన్మాద పాలన సాగుతోంది. అణిచివేత, అంటరానితనం, కుల, మత వివక్షత, హింస పేట్రేగిపోతున్నాయని, ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ కనుసన్నలలో భారత రాజ్యాంగ, లౌకిక, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారు. రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు సామాజిక న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వానికి పాతర వేస్తున్నారని ఆయన అన్నారు. మచిలీపట్నం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ అబ్దుల్ మతిన్ మాట్లాడుతూ నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో-2023 నివేదిక ప్రకారం, షెడ్యూల్డ్ కులాల (ఎస్సి) వారిపై జరిగిన నేరాలకు 67,789 కేసులు, షెడ్యూల్డ్ తెగల (ఎస్టి) వారిపై జరిగిన నేరాలకు 12,960 కేసులు నమోదవ్వగా, మహిళలపై 4.48 లక్షల నేరాలు నమోదవ్వడం విచారకరం. ఈ ఘోరాలు ప్రతి ఏటా పెరగడం చాలా బాధాకరమైన విషయం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సామాజిక న్యాయం- సమానత్వం- ఆత్మ గౌరవం' కోసం, జనగణనలో కులగణన చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ మన రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలున్నాయి. గత స్థానిక సంస్థలలో బిసిలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేలసంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులను బిసిలు కోల్పోయారు. తెలంగాణాలో ప్రభుత్వం జనాభా లెక్కల సందర్భంగా కులగణన చేపట్టి, అందుకనుగుణంగా ఎస్సి, ఎస్టి, బిసి వర్గాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఆమోదించింది. అదే విధంగా మన ఆంధ్రప్రదేశ్లో కూడా జనగణనలో కులగణన చేపట్టి, కులాల ప్రాతిపదికన బిసిలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని సీపీఐ తరపున డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు.

18వ తేదీన జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీసీ, ఎస్సీ ఎస్టీ మైనార్టీలు పెద్దఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య నాయకురాలు మోక సునీత, మహిళ సమాఖ్య జిల్లా నాయకురాలు ఒడుగు రత్నకుమారి, బీసీ నాయకులు తాటిపర్తి రామకృష్ణ, తురక లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించండి

వీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని నగరపాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. ప్రతివారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఆయన నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్లో సోమవారం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, ఫిర్యాదులకు అధికారులు ఫిర్యాదు చేసిన వారి దగ్గరికి వెళ్లి సమస్యను తెలుసుకొని వాటిని త్వరగా పరిష్కరించి, ఆ నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలన్నారు. ఈ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 14 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి-8, ఇంజనీరింగ్-2, రెవిన్యూ-2, పబ్లిక్ హెల్త్-1, హార్టికల్చర్-1 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ఏ.రవీంద్రరావు, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే.అర్జునరావు, ఇన్చార్జి చీఫ్ ఇంజనీర్ పి.సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ జి.సృజన, ఇంచార్జ్ పర్యవేక్షణ ఇంజనీర్ శ్రీనివాస్‌రెడ్డి, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, ఎస్టేట్ ఆఫీసర్ ఎ.శ్రీధర్, డిఎఫ్ఓ మాల్యాద్రి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

21 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

విశాలాంధ్ర-గుడివాడ : రాష్ట్రంలో పేదల కష్టం తెలిసిన గొప్ప నాయకుడు సిఎం చంద్రబాబు అని, బాధల్లో ఉన్న ప్రజలకు సహాయం అందించడంలో ఆయన ఎప్పుడూ ముందే ఉంటారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. సోమవారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో గుడివాడ నియోజకవర్గ పరిధిలోని 21 మంది బాధితులకు మంజూరైన రూ.11 లక్షల చెక్కులను ఎమ్మెల్యే రాము బాధిత కుటుంబ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ రూరల్, నందివాడ మండలం టిడిపి అధ్యక్షులు వాసే మురళి, దానేటి సన్యాసిరావు, సర్పంచ్ సింగాల రాధాకృష్ణ, ఏపీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడి నాగరాజు, నాయకులు పంద్రాజు సాంబయ్య,పోలాసి ఉమయ్య, యార్లగడ్డ సుధా రాణి, అందుగుల యేసుపాదం, మెరుగు మోజేష్, నాయకులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండలంలో ఈనెల 26 వరకు ఎంపిక చేసిన పాఠశాలల్లో ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రాలను విద్యార్థులు, గ్రామస్తులు ఉపయోగించుకోవాలని ఎంపీడీవో డి సుహాసిని పిలుపునిచ్చారు. సోమవారం నుంచి ప్రారంభమైన మూడు కేంద్రాలలో ఒకటైనభట్లపెనుమర్రు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని తొలి రోజు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు పంచాయితీ కార్యదర్శి వి ప్రభు కుమార్, మహిళా పోలీస్ సునీత, ప్రధానోపాధ్యాయురాలు ఆర్ భార్గవి తదితరులు పాల్గొన్నారు.

మొవ్వ గ్రంథాలయంలో పేపర్ పేపర్ క్రాఫ్ట్ పోటీలు

విశాలాంధ్ర, కూచిపూడి : గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సోమవారం మొవ్వ తృతీయ శ్రేణి శాఖా గ్రంథాలయంలో 5, 6,7 తరగతి విద్యార్థులకు పేపర్ క్రాఫ్ట్ పోటీలు నిర్వహించారు. 15 మందికి పైగా పాల్గొన్న ఈ పోటీలలో పి.ఎం శ్రీ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హై స్కూల్, ఇమ్మానుయేల్ మిషన్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని ఆమె తెలిపారు.

నేడు సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ తరగతులు

విశాలాంధ్ర, కూచిపూడి : పర్యావరణాన్ని పరిరక్షించడం, పచ్చదనాన్ని పెంపొందించడం కోసం(పచ్చదనం పరిశుభ్రత) మండలంలోనిసర్పంచులకు, ఉపసర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మొవ్వ ఎంపీడీవో దయాలసుహాసిని సోమవారం విలేకరులకు తెలిపారు. ఈనెల18వ తారీఖున (మంగళవారం) వీరికి మండల పరిషత్ సభా మందిరం మరియు కూచిపూడి చెత్త నుండి సంపద సేకరణ కేంద్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అలాగే ఈనెల 21నమండల రిసోర్స్.కోఆర్డినేటర్స్. గ్రీన్ అంబాసిడర్స్, గ్రీన్ గార్డ్స్ కు మండలపరిషత్ సమావేశ మందిరం తోపాటు పెదపూడి చెత్త సంపద కేంద్రంలో, 25న సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ కు చెందిన వివో ఏ లు ప్రతి పంచాయతీకి ఇద్దరేసి చొప్పున, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ నుంచి ప్రతి పంచాయతీ నుంచి ఇద్దరు చొప్పున సభ్యులకు మొవ్వమండల పరిషత్ సమావేశ మందిరంలో, మొవ్వ చెత్త సంపద కేంద్రంలో శిక్షణ తరగతులు జరుగుతాయని ఆమె వివరించారు.

ఓటరు లిస్టుల్లో తేడాలు సరిచేయండి

విశాలాంధ్ర-పెదపారుపూడి : స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో బూత్ లెవెల్ అధికారుల (బిఎల్ఓ) సమావేశం తహసిల్దార్ శ్రీను నాయక్ సోమవారం నిర్వహించారు. గతంలో ఓటర్ లిస్టులో ఉన్న తేడాలను పరిశీలించాలని, తదుపరి నూతనంగా ఓటు హక్కు పొందేందుకు అర్హత ఉన్న వారిని గుర్తించాలని, వాటర్ లిస్టులో తప్పులను సరుదిద్దడానికి బిఎల్వోల పాత్ర ప్రాముఖ్యతపై తహసిల్దార్ తగు సూచనలు సలహాలు చేశారు.

నేడు గోసవీడులో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-గంపలగూడెం : గంపలగూడెం మండలం గోసవీడు గ్రామంలో ఈనెల 18వ తేదీన ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కొత్త రజనీకాంత్ సోమవారం తెలిపారు. చిన్న వటపల్లి పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాల వారి ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహించబడుతుంద నీ, కంటికి అవసరమైన వివిధ కంటి వైద్య పరీక్షలు చేస్తారని తెలిపారు.

గ్రంథాలయంలో కవి సమ్మేళనం

విశాలాంధ్ర-కంచికచర్ల : గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా క్విజ్ పోటీలు, కవి సమ్మేళనం, రచయితల సందేశం అనే కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా విచ్చేసిన ఐడిసీఎం అలీమ్, బాజీ ఖాన్, క్రాఫ్ట్ మాస్టర్ కనకారావు, సర్వేశ్వర రావు పాల్గొన్నారు.మన ప్రాచీన ,ఆధునిక కవులను, రచయితలను స్మరించుకుంటూ సందేశాత్మకంగా ప్రారంచారు. కంచికచర్ల గ్రంథాలయ అధికారి వి. అమరేశ్వరి అధ్వర్యంలో ఘనంగా జరిపారు.

వరి పంట కోత ప్రయోగాలు

విశాలాంధ్ర-కంకిపాడు : కంకిపాడు మండలంలోని కుందేరు నెప్పల్లి తెన్నేరు మరియు దావులూరు గ్రామాల్లో వరి పంట కోత ప్రయోగాలు చేసినట్లు మండల వ్యవసాయ అధికారిని వి ఉషారాణి తెలిపారు. ఈ వరి పంట కోత ప్రయోగాల్లో జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి ఏఎస్ఓ విష్ణు పాల్గొనగా పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. ఈ ప్రయోగాల్లో 5 లి 5 నిష్పత్తిలో సుమారుగా వరిలో దిగుబడి 15.320 కేజీలు వచ్చిందని తెలిపారు. 14 నుంచి 19 కేజీల వరకు 5 లి 5 నిష్పత్తిలో దిగుబడి వస్తుందని మండల వ్యవసాయ అధికారిని ఉష రాణి అంచనాకు వచ్చారు. వ్యవసాయ సహాయకులు ఇన్సూరెన్స్ ఏజెంట్లు స్టాటిస్టి టీకల్ ఆఫీసర్ రైతులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్‌గా నవ్యశ్రీ బాధ్యతలు

విశాలాంధ్ర-మైలవరం : ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కొనకళ్ళ నవ్య శ్రీ,వైస్ చైర్మన్ చేబ్రోలు రాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లక్ష్యాల మేరకు రైతులకు అత్యుత్తమ సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ రావు (గాంధీ), ఎన్డీఏ కూటమి సభ్యులు పాల్గొన్నారు..

ఒక్కో క్వింటాకు రూ.8,110 మద్దతు ధర : ఎమ్మెల్యే వసంత

విశాలాంధ్ర, మైలవరం : స్థానిక మార్కెట్ యార్డులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే ప్రసాద్ ప్రారంభించారు. 2025-26 పత్తి సీజన్లో ఒక్కో క్వింటాకు రూ.8,110లు మద్దతు ధర ప్రకటించి, పత్తి కొనుగోళ్ళకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. రైతులతో మాట్లాడిన ఎమ్మెల్యే విక్రయ కేంద్రానికి తీసుకువచ్చిన పత్తిని, అందులోని తేమ శాతాన్ని పరిశీలించి పత్తి కొనుగోలు చేస్తారని, రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలలో పత్తిని విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందవలసినదిగా కోరారు. ఇక్కడి నుంచి నేరుగా పత్తి కొనుగోలు చేసి 8 మిల్లులకు రవాణా చేయనున్నట్లు వెల్లడించారు. పత్తిలో తేమ 12 శాతం లోపు ఉండాలని అన్నారు. రైతులు పత్తిని ఎక్కువ సేపు ఆరబెట్టి ఇక్కడకు కొనుగోలుకు తీసుకుని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ కొనకళ్ళ నవ్య శ్రీ, అక్కల రామ్మోహన్ రావు (గాంధీ), వైస్ చైర్మన్ రాజు, తదితరులు పాల్గొన్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, కొనుగోలులో నిబంధనలు సడలించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కూడా కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహన రావు (గాంధీ), ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'గ్లోబల్ వార్మింగ్', 'గ్రంధాలయాల ప్రాముఖ్యత'పై వ్యాస రచన పోటీలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని మహిళా బాలల గ్రంథాలయం నందు నాలుగవ రోజు జరుగుతున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు విశేష స్పందన వచ్చిందని ఆ గ్రంథాలయ అధికారి బి.శకుంతల తెలిపారు. ఈ సందర్భంగా రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ అడల్ట్ ఎడ్యుకేషన్, మరియు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు చావ బోసును, స్త్రీ శిశు సంక్షేమ శాఖ రిటైర్డ్ సూపరిం టెండెంట్ వి.బి. ప్రసాద్ లింగంలు విద్యార్థినీ, విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేశారు. అలాగే 'గ్రంధాలయాల ప్రాముఖ్యత' అనే అంశంపై..'గ్లోబల్ వార్మింగ్' అనే అంశాలపై విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. అనంతరం గ్రంధాలయ యాజమాన్యం చావ బోసును..వి.బి ప్రసాద్ లింగంలను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ విద్యార్థినీ, విద్యార్థులు, వివిధ స్కూల్స్ నుంచి గ్రంథాలయ సిబ్బంది పి.కోటేశ్వరి, పి.సుధాకర్, లక్ష్మి, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

రేపు ఎస్టీయూ పేటఏరియా వార్షిక కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: మంగళవారం చిలకలూరి పేట ఏరియా సాయంత్రం నాలుగు గంటలకు ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం చిలకలూరిపేట, నాదెండ్ల, ఎడ్లపాడు మండలాలు, చిలకలూరిపేట పట్టణ వార్షిక కౌన్సిల్ సమావేశం జరుగుతుందని ఎస్టీయూ ఏరియా కార్యదర్శి వినుకొండ అక్కయ్య తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె కోటేశ్వరరావు, రాష్ట్ర డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు ఎల్వీ రామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి యు చంద్రజిత్ యాదవ్ పాల్గొంటారన్నారు. కావున ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఈ వార్షిక కౌన్సిల్ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈసమావేశంలో నూతన కార్యవర్గ ఎన్నికలు, ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలు, పాఠశాల పరిరక్షణ కై తీసుకోవలసిన చర్యలు, ఉపాధ్యాయ సమస్యలపైఉద్యమ కార్యాచరణ పై చర్చించడం జరుగుతుంది కావున ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎస్టీయు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరుతున్నామని తెలిపారు.

కార్మికులకు జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర-నరసరావుపేట : జాతీయ బ్యాంకుల పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కార్మిక శాఖ చట్ట ప్రకారం జీతాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు డిమాండ్ చేశారు ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాసా రాంబాబు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న జాతీయ బ్యాంకుల్లో పనిచేస్తున్నటువంటి కాంటాక్ట్ కార్మికుల జీతాలను కార్మికశాఖచట్టం ప్రకారం చెల్లించాలని కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశామని సుప్రీం కోర్టు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చేయాలని చట్టాలున్నప్పటికీ ఎక్కువపని చేయించుకుంటూ నామమాత్రం జీతాలు ఇస్తున్నారన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పలపాటి రంగయ్య ఏఐటీయూసీ నాయకులు చక్రవరం సత్యనారాయణ రాజు రోడ్డ అంజిరెడ్డి శ్రీనివాసరెడ్డి యు రాజు ఎస్.కె. జాను సైదా తదితరులు పాల్గొన్నారు.

మసీదులకు నిధులు మంజూరు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మాచవరం:గురజాల నియోజకవర్గం లోని 64 మసీదులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక కోటి 15 లక్షల 20 వేలు నిధులు మంజూరు చేసిందని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మసీదుల్లో పనిచేస్తున్న ఇమామ్‌లకు నెలకు రూ.10వేలు చొప్పున మోజొన్లకు నెలకు రూ.5వేలు చొప్పున ఒక సంవత్సరం మొత్తాన్ని ప్రభుత్వం ఈ నిధుల ద్వారా అందజేస్తుందన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి మండలం కాజలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును టీడీపీ నాయకులు స్వయంగా బాధితుని ఇంటికి వెళ్ళి పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన సువర్ణగంటి నాగేశ్వరరావుకి మంజూరైనా రూ.54,955లు విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ చెక్కును అందజేసిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ గాదె పిచ్చిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కుక్కమళ్ళ విక్రమ్ బాబు, ఆర్ల పున్నయ్య, మొద్దుల శ్రీకాంత్, మాణిక్యాల గోపి కృష్ణ, కుక్కమళ్ళ సునీల్, పల్లబోతుల శివసాయి కుమార్ తదితరులు ఉన్నారు.

సబ్ కలెక్టర్ పీజీఆర్ఎస్‌కు 12 అర్జీలు

విశాలాంధ్ర- తెనాలి : తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిజీఆర్ఎస్ కార్యక్రమంలో 12 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఉదయం నుండి జరిగిన కార్యక్రమంలో అధికారులు పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. రెవిన్యూ1, మున్సిపాలిటీ 3, మెడికల్ 2, పిఆర్3, ఇరిగేషన్1, పిడిడి ఆర్డీపీ 1, పోలీసు విభాగం1 ఫిర్యాదులు రాగా వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని సబ్‌కలెక్టర్ ఆఫీస్ అధికారులు తెలిపారు. తహశీల్దార్ గ్రీవెన్స్‌కు ప్రజల నుండి 5 అర్జీలు వచ్చాయని తహశీల్దార్ గోపాలకృష్ణ తెలిపారు. మల్లెపాడులో స్మశానవాటిక దారి ఏర్పాటుపై1, రైతు సమస్యలపై 2, పోలీసుశాఖకు 1, సిబిఎన్ కాలనీ పట్టా మార్పు గురించి 1 అర్జీ వచ్చాయని వాటిని పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. అమరావతి కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయంలో కాలనీ గృహ యాజమానుల సంక్షేమ సంఘ నాయకులు మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడుకి వినతిపత్రం అందజేశారు. కాలనీలో రోడ్లన్నీ గోతులమయంగా మారి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. టెండర్లు పిలిచినా రోడ్ల నిర్మాణం చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. కాలనీ ఇబ్బందులు గుర్తించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

స్వచ్ఛ భారత్‌పై వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం ప్రత్తిపాడు శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు గ్రంథాలయ అధికారి అరుణ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు చివరిరోజైనా 20వ తేది గురువారం బహుమతి ప్రధానం జరుగుతుందని లైబ్రరీ అధికారి బి.అరుణ తెలిపారు.

సీఎం చంద్రబాబు చిత్రపటానికి న్యాయవాదుల పాలాభిషేకం

విశాలాంధ్ర-నరసరావుపేట: మృతిచెందిన న్యాయవాదుల కుటుంబాలకు పెండింగ్ డెత్ బెనిఫిట్స్‌ను క్లియర్ చేస్తూ ప్రభుత్వం 46 కోట్ల మ్యాచింగ్ గ్రాంట్‌ను విడుదల చేసిన సందర్భంగా సోమవారం నరసరావుపేట జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ఏపీ అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్ ద్వారా నిర్వహించబడే ఈ స్కీమ్‌లో మృతిచెందిన లాయర్ల నామినీలు లేదా ఆధారపడినవారికి రూ.4 లక్షల డెత్ బెనిఫిట్ మరియూ రూ.10 వేల ప్యూనరల్ ఖర్చులు అందజేస్తారన్నారు. నరసరావుపేట అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ తరపున మృత లాయర్ కుటుంబానికి అదనంగా రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేస్తారు. దీంతో ఆ కుటుంబానికి ప్రభుత్వం రూ.4 లక్షలు, స్టేట్ బార్ కౌన్సిల్/లోకల్ అసోసియేషన్ కలిపి మొత్తం రూ.9 లక్షల వరకు అందిస్తారన్నారు. న్యాయవాదులు పలువురు, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సివిల్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: యూపీఎస్సీ నిర్వహించే సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షలకు అర్హత గల గుంటూరు జిల్లాకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ కులమునకు చెందిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం సాధికారత అధికారి, ఆంధ్రప్రదేశ్ స్టడీ సర్కిల్ ఫర్ బ్యాక్ వర్డ్ క్లాసెస్, గుంటూరు సంచాలకులు కె.మయూరి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 25వ తేదీ లోగా బీసీ స్టడీసర్కిల్, రాజాగారితోట, గుంటూరు కార్యాలయము నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులకు డిసెంబర్ నెల 5వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఆయా సెంటర్లలో సివిల్ సర్వీస్ సిలబస్ ఆధారంగా ఆబ్జెక్టివ్ బిట్ టైప్లో స్క్రీనింగ్ పరీక్ష ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ స్క్రీనింగ్ పరీక్షలో మెరిట్ మరియు రిజర్వే షన్ ప్రాతిపదికపై అభ్యర్థులను ఎంపికి చేసి, వారికి బి.సి. భవన్, గొల్లపూడి, విజయవాడ శిక్షణా కేంద్రం ద్వారా ఉచిత శిక్షణతో పాటు స్టడీమెటీరియల్, భోజన వసతి సౌకర్యాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు స్టడీ సర్కిల్ ఫోన్ నెం.0863 2858071 లో సంప్రదించాలని తెలియజేశారు.

ఘనంగా లక్ష్మీనారాయణరావు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : విశ్రాంత అడిషనల్ ఎస్పీ వెల్లంకి లక్ష్మీనారాయణరావు 98వ జన్మదిన వేడుకలు గుంటూరులోని వారి స్వగృహంలో ఆంధ్రప్రదేశ్ విశ్రాంత పోలీస్ ఆఫీసర్స్ ముఖ్య కార్యదర్శి కాళహస్తి సత్యనారాయణ జాయింట్ సెక్రటరీ సీహెచ్.చక్రపాణి, కోశాధికారి డాక్టర్ కెవి నారాయణ, రిటైర్డ్ డీఎస్పీ భూపాల్ సింగ్ తదితరులు సోమవారం ఘన ంగా నిర్వహించారు. వీరందరి నడుమ వెల్లంకి లక్ష్మీనారాయణరావు కేక్ కట్ చేశారు. లక్ష్మీనారాయణరావు నూరుసంవత్సరాలు ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ విశ్రాంత పోలీస్ ఆఫీసర్స్ ముఖ్య కార్యదర్శి కాళహస్తి సత్యనారాయణ మాట్లాడుతూ లక్ష్మీనారాయణరావు పోలీస్ విభాగంలో పేరు ప్రఖ్యాతులు సంపాదించి మంచి పోలీస్ ఆఫీసర్‌గా అందరి మన్ననలు పొందారని కొనియాడారు. 1951లో మద్రాస్ రాష్ట్రంలో సివిల్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎంపికై రాయవేలూరు పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో శిక్షణ పూర్తి చేశారన్నారు. పేలుడు పదార్థాలలో నిష్ణాతులుగా పేరు పొందటంతో ఆయన ఎఫ్ ఎస్ ఎ ల్‌లో కూడా పని చేశారని చెప్పారు. పవర్ సరఫరా విభాగంలో డీఎస్పీగా గుంటూరు, నరసరావుపేట, ఒంగోలులో పని చేశారని, అడిషనల్ ఎస్పీగా విశాఖపట్నంలో పని చేసి పదవీ విరమణ పొందినట్లు తెలిపారు. రిటైర్డ్ ఎస్పీలు మేక రమేష్‌బాబు, వై.టి నాయుడు, రిటైర్డ్ డీఎస్పీ బోయపాటి వెంకటేశ్వరరావు, ఏపీవిశ్రాంత పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు మాల కొండయ్య, రిటైర్డ్ ఐజీపీలు డాక్టర్ పీఆర్ నాయుడు, గౌరవాధ్యక్షులు ఆర్.ప్రభాకరరావు, ఆర్ఆర్ గిరీష్, ఇతర పోలీస్‌అధికారులు, ఆయన కుటుంబ సభ్యులు లక్ష్మీనారాయణరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో ర్యాపిడో రైడర్ మృతి

విశాలాంధ్ర-మంగళగిరి:మంగళగిరి మండల పరిధిలోని కురగల్లులో సోమవారం రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. కురగల్లు నుంచి మంగళగిరి వస్తున్న ద్విచక్ర వాహనదారుడు గుంటను తప్పించబోయి ముందున్న టిప్పర్ లారీని ఢీకొని, లారీ కింద పడ్డాడు. మృతుడు ర్యాపిడో బైక్ రైడర్ ఎం.అనిరుద్ కొప్పురావు కాలనీకి చెందిన వ్యక్తి, సుమారు 35 సంవత్సరాలుగా గుర్తించారు. మృతదేహాన్ని ఎయిమ్స్ హాస్పిటల్‌కి తరలించినట్లు సమాచారం ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.

గురుకుల పాఠశాల పనుల ఆలస్యం ఆగ్రహం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: గిరిజన గురుకుల పాఠశాల నిర్మాణానికి రూ.4.36 కోట్ల నిధులు ఉన్నా పనులు చేపట్ట లేదని ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీను నాయక్ సోమవారం అధికారుల పై మండిపడ్డారు.స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పనులు వెంటనే ప్రారంభించకపోతే వచ్చే సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాల యం ముందు విద్యార్థులతో కలిసి మహాధర్నా నిర్వహిస్తామని హెచ్చరిం చారు. మన్యం జిల్లాలోనూ ఇదే పరిస్థితి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పల్నాడు, మన్యం, ఇతర జిల్లాల్లో మౌలిక సదుపాయాలు, రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. నిధులు ఉన్న అధికారులు పనులు చేయడం లేదని డిప్యూటీ సి.యం పవన్ కళ్యాణ్ చెప్పు తున్నారు. ఓజీ, హరి హర వీరమల్లులాంటి సినిమాల్లో చేసినట్టుగా రియల్‌గా ఎందుకు అధికారుల చేత పని ఎందుకు చేయించటం లేదని నాయక్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఫ్ పట్టణ కన్వీనర్ బి.రాంబాబు ఉన్నారు.

మొంథా బాధితులకు 'బాస్' స్వచ్ఛంధ సంస్థ చేయూత

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఇటీవల రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మొంథా తుఫాను ద్వారా నిరాశ్రయులైన పేదలకు భారత్ అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో అమెజాన్ డొనేట్ కార్ట్ సహకారంతో స్థానిక మిర్చియార్డు పరిసర ప్రాంతాల్లోని శ్రామిక నగర్, రామరాజు నగర్, లింగాయపాలెం మురికివాడలలో బీహార్, ఒరిస్సా రాష్ట్రాల నుండి వచ్చి శ్రామికులుగా జీవనం చేస్తున్న 200 కుటుంబాలకు 25 కిలోల చొప్పున గోధుమలు, పది కిలోల బియ్యం, కందిపప్పు, నూనె ప్యాకెట్లు, సోపులు, తదితర నిత్యవసర వస్తువులతో పాటు దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా బాస్ సంస్థ అధ్యక్షురాలు గర్నెపూడి ప్రశాంతి మాట్లాడుతూ తమ మామగారైన మాజీ ఎమ్మెల్యే చుక్క పీటర్‌పాల్ 'బాస్' సంస్థ స్థాపించారని, గత 20 సంవత్సరాలుగా స్వచ్ఛంద సంస్థల సహకారంతో నిరుపేదలకు విద్య, వైద్య సౌకర్యాలతో పాటు కుష్టు, ఎయిడ్స్ రోగులను అన్ని విధాల ఆదుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బాస్ సంస్థ చీఫ్ కో-ఆర్డినేటర్ చుక్క జోసెఫ్ ఆంటోనీ, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

కవి కరీముల్లాకు సత్కారం

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండకు చెందిన ప్రసిద్ధ కవికరీముల్లాకు గుంటూరులో ఆవాజ్ జిల్లా మహాసభ లలో ఘన సత్కారం జరిగింది. మత సామరస్యానికి, లౌకిక విలువలకు కట్టు బడి సామాజిక స్పృహతో గొప్ప కావ్యాలు రాసిన కరీ ముల్లాను ఆవాజ్ జిల్లా నాయకులు చిస్టీ తదితరుల ఆధ్వర్యంలో ఘన సత్కారం చేశారు. అనేక గ్రంథాలు రాసి తన ప్రభావవంతమైన కవిత్వంతో తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప కవికరీముల్లా అని వక్తలు కొనియాడారు. సత్కార గ్రహీతగా కరీముల్లా మాట్లాడుతూ నిరంతరం అసమానతలను ప్రశ్నిస్తూనే ఉంటానని,పేదల పక్షం వహిస్తూ సమాజాన్ని జాగృతం చేయటమే తన సాహిత్య పరమార్థమని తెలిపారు.

పీజీఆర్ఎస్‌కు 135 ఫిర్యాదులు : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట : పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి తరలి వచ్చిన 135 మంది తమ సమస్యల ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాకు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టిపెట్టి పనిచేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ (గ్రీవెన్స్) పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

పేదలకు సాయం మానవతా దృక్పదం

400 మందికి నిత్యావసర సరుకుల పంపిణీ

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : పేదలకు తోచిన సాయం చేయటం ప్రతి ఒక్కరి బాధ్యతని, అది మానవతా దృక్పదాన్ని తెలియజేస్తుందని నల్లపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం చౌడవరం గ్రామంలోని సీఆర్‌నగర్ ప్లాట్స్‌లో రిలైబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రిస్మస్ పర్వదినాలను పురస్కరించుకుని పేదలకు నెలకు సరిపడా నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొని ఎస్ఐ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ తోటి వారికి, పేదలకు సహాయ సహకారాలను అందిస్తే సమాజంలో పేదరికంను అరికట్టవచ్చని తెలిపారు. హైదరాబాదుకు చెందిన రిలైబుల్ ట్రస్ట్ ట్రస్టీ తుపాకుల రవిసత్యానందం తన ఉదారతను చాటుకుని సీఆర్ కాలనీలోని పేదలకు నెలకు సరిపడా బియ్యం బస్తా, కందిపప్పు, నూనె, గోదుమపిండి, కారం, ఇతర నిత్యావసరాలను అందించటం సంతోషకరమని తెలిపారు. ట్రస్ట్ ట్రస్టీ రవిసత్యానందం మాట్లాడుతూ తాము చదువుకుంటున్న రోజులనుంచి పేదలకు సహాయం చేయటం అలవాటని తన తోటి స్నేహితులతో కలిసి అప్పుడప్పుడు ఇటువంటి సేవాకార్యక్రమాలను నిర్వహిస్తూనే ఉంటామన్నారు. సమాజంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు తమవంతుగా తోచిన సహాయం అందిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్, ఏలూరు నాగారం, ఖమ్మం, మల్కాపురం, తదితర ప్రాంతాల్లో సేవాకార్యక్రమాలు, నిత్యావసరాల పంపిణీ, విద్యార్థులకు స్కూల్ కిట్లు, తాగునీటికి బావులు తవ్వించటం, వరద బాధితులకు సహాయ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్ వీరామ్స్, సంసోన్ పాల్గొన్నారు.

అర్జీలు గడువు లోపు పరిష్కరించాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రజలు అందించే ఫిర్యాదులు, అర్జీలను విభాగాధిపతులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దేశిత గడువు మేరకు పరిష్కరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు విభాగాధిపతులకు స్పష్టం చేశారు. కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 20 ఫిర్యాదులు తీసుకున్నారు. అర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్‌కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా మేయర్‌తో కలిసి కమిషనర్ ప్రజల నుండి అర్జీలు తీసుకున్నారు. పిజిఆర్ఎస్ ద్వారా 26 అర్జీలు అందాయి.

ఉత్సాహంగా మ్యూజికల్ చైర్ పోటీలు

విశాలాంధ్ర-ఫిరంగిపురం : మండల కేంద్రమైన ఫిరంగిపురం శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు మ్యూజికల్ చైర్ పోటీలు కార్యక్రమం సోమవారం ఉత్సాహంగా జరిగింది. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో ఫిరంగిపురం గ్రామంలోని ఆయా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు గ్రంథాల అధికారి ఐవీ దుర్గారెడ్డి ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. ఆయా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు గ్రంథాలయ సిబ్బంది పెరికల జేమ్స్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడుల సునామీతో రైజింగ్ ఆంధ్రా సత్తా మళ్లీ రుజువైంది : జీవీ

- 5 ఏళ్లలో పైసా తీసుకు రాలేని వైసీపీవి పనికిరాని విమర్శలు
- విశాఖ సదస్సు ద్వారా రాష్ట్రాభివృద్ధికి బలమైన బ్లూ ప్రింట్

విశాలాంధ్ర-వినుకొండ : విశాఖ సీఐఐ సదస్సులో వెల్లువెత్తిన పెట్టుబడుల సునామీతో రైజింగ్ ఆంధ్రా సత్తా మరోసారి రుజువైందని, అయిదేళ్లలో పైసా తీసుకునిరాని వైసీపీ వాళ్లుదానిపై చేసే పనికిరాని విమర్శలను పట్టించుకోవాల్సిన పని లేదని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు అన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి బలమైన బ్లూప్రింట్ ఇచ్చిన ఇలాంటి కార్యక్రమం పైనా బ్లూ మీడియా విషం కక్కడం విషాదకరమని మండి పడ్డారు. 12 ప్రధాన రంగాల్లో 13.5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడి ఒప్పం దాలు కుదరడం రాష్ట్ర చరిత్రలోనే ఆల్‌టైమ్ రికార్డ్ అన్న జీవీ అందుకు సంతోషించాల్సింది, సంబరాలు చేయాల్సింది పోయి చౌకబారు విమర్శలు చేయడం వైసీపీ దివాళాకోరు, దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. కూటమి మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిన 20లక్షల ఉద్యోగాలకు మించిన ఫలితాలు వచ్చేలా జరుగుతున్న కృషిని ఓర్వలేని ఏడుపులని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో చంద్రబాబు అనే అయస్కాంతం ప్రపంచవ్యాప్త పెట్టుబడుల్ని ఆకర్షిస్తున్నంత వరకు ఇకపై ఏపీ అభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి కల్పన కోసం సమగ్ర విధానాలతో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. స్టార్టప్స్ నుంచి మెగా మాన్యుఫాక్చరింగ్ యూనిట్స్ వరకు వివిధ రంగాల్లో పెట్టుబడులు రావడం వల్ల ప్రతి జిల్లాలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ఇదే వేగం కొనసాగితే ఏపీ దేశంలోనే పెట్టుబడులకు నంబర్-1 డెస్టినేషన్ అవుతుంది విశ్వాసం వ్యక్తం చేశారు.

పుస్తక పఠనంతో జ్ఞానం

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల కేంద్రమైన పెదకూరపాడు లో సోమవారం 58వ గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకొని కవి సమ్మేళన ప్రత్యేక కవితలపై విద్యార్థిని విద్యార్థులతో వారోత్సవాలు నిర్వహించినట్లు గ్రంథాలయం అధికారి షేక్ మొహమ్మద్ అలీ తెలిపారు. ఈ కార్యక్రమానికి పెదకూరపాడు సర్పంచి గుడిపూడి రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు పుస్తక పఠనంతో మీ జీవితాలను తీర్చిదిద్దుకోవచ్చన్నారు. రచయితలు కవులు పుస్తక పఠనం తో జ్ఞానాన్ని పెంపొందించి ఈ సమాజానికి కావలసిన ఆణిముత్యాలు లాంటి పుస్తకాలను అందించాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శేషారావు, సిబ్బంది తిరు మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

UCO BANK
GUNTUR MID CORPORATE BRANCH (0223)
9/1 Arundalpet, Guntur, Andhra Pradesh – 522002
Ph: 9230500223, E-mail: guntur@ucobank.co.in

Public notice to the borrowers and guarantors for takeover of inventory contained in the property taken under physical possession vide CMM order 877/2025.

The undersigned has served notices dated 17.10.2025 & 03.11.2025 for takeover of the movable inventory contained in the following immovable property which is under possession of the authorized officer of Uco bank, Guntur MC branch (0223) obtained by CMM order 877/2025 through SARFAESI Act,2002.

Name of the Borrower : Mr. Mittapalli Ramesh Babu, Co-borrowerr: Mr. Amirineni Naresh, Co-borrowerr: Mrs.Amirineni Lakshmi Priyanka, Guarantor: Ms.Mittapalli Lakshmi Susmitha.

Description of the Property: Guntur –Dist Guntur Sub-Dist with in the area of Guntur Municipal Corporation Guntur T..No. 67 & 68 and Plot No.24, old ward N.02, New ward No.03, Block No.2 an extent of 536 sq yards or 490-11 sq Mts of site with R.C.C roof Multi Storied Building bearing Asst No.9480, situated at door No.5-93-39, Brodipet Property is bounded as follows: **Boundaries : East :** Plot No.39 site belongs to V. Naga Siva Limit 46 ft., South : Plot No.25 site belongs to B. Manjula Limit 105 ft., **West :** Municipal Road Limit 46ft., **North :** Property belongs to K. Nirmal Kumar Prasad Limit 105 ft.

Even after receipt and acknowledgement of the above notices, borrowers and guarantors have not come forward to claim the inventory. Hence this public notice is issued as final reminder to bring it to the notice of all the borrowers, guarantors & mortgagors related to the account. Further, inventory would be moved and kept under the custodianship of the concerned authorized officer and would be disposed off in accordance with law.

Date: 17-11-2025, Place: Guntur Sd/- Authorised Officer, UCO Bank,Guntur Mid Corporate Branch, Guntur.

UCO BANK
GUNTUR MID CORPORATE BRANCH (0223)
9/1 Arundalpet, Guntur, Andhra Pradesh – 522002
Ph: 9230500223, E-mail: guntur@ucobank.co.in

Public notice to the borrowers and guarantors for takeover of inventory contained in the property taken under physical possession vide CMM order 917/2025.

The undersigned has served notices dated 18.10.2025 & 03.11.2025 for takeover of the movable inventory contained in the following immovable property which is under possession of the authorized officer of Uco bank, Guntur MC branch (0223) obtained by CMM order 917/2025 through SARFAESI Act,2002.

Name of the account: M/s Mittapalli Agro products private limited, Managing Director: Mr. Mittapalli Ramesh Babu, Director: Ms. Mittapalli Lakshmi Susmitha.

Description of the Property: All that piece and parcel of property situated at Guntur – Dist, Guntur Sub Dist within the area of Guntur Municipal Corporation D No. 7/C, Acre 5-87 Cents vide Re survey endorsement issued by city planner GMC Guntur vide TSA No. 832/2018-19-G3 dated 28.04.2018 the schedule site is located in ward no. 18 Block No. 28 TS No. 1973/13 measuring 462 Sq. Yds or 386.29 Sq Mts of site with RCC Roof Building situated at Door No. 5-90-56 and 5-90-56/1, Chandramouli Nagar bearing Asst. No. 05081/A, Electrical Sn No. 29461 property standing in the name of Mittapalli Ramesh Babu having the boundaries as: **East :** Property belongs to Putcha Adishesha Chalapathi Rao, **West :** Property belongs to Bhimenedi Gopaiah, **South :** 40 ft wide Municipal Road, **North :** Bodapati Anjaneyulu etc's.

Even after receipt and acknowledgement of the above notices, borrowers and guarantors have not come forward to claim the inventory. Hence this public notice is issued as final reminder to bring it to the notice of all the borrowers, guarantors & mortgagors related to the account. Further, inventory would be moved and kept under the custodianship of the concerned authorized officer and would be disposed off in accordance with law.

Date: 17-11-2025, Place: Guntur Sd/- Authorised Officer, UCO Bank,Guntur Mid Corporate Branch, Guntur.

ఎస్టీయూ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-పెదకాకాని : పెదకాకాని మండల ఎస్టీయూ మండల వార్షిక కౌన్సిల్ సమావేశం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, పెదకాకానిలో ఎం.జోసఫ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి డీకే సుబ్బారెడ్డి ఎన్నిక పరిశీలకులుగా పి.శ్రీనివాసరావు ఎన్నికల అధికారిగా కుంభా కోటేశ్వరరావు హాజరైనారు. ఈ సమావేశంలో సంఘం నిర్మాణం, ఉపాధ్యాయుల సమస్యలు, సభ్యత్వ నమోదు పెంపుదల తదితరులపై సుదీర్ఘ చర్చ అనంతరం ప్రధాన కార్యదర్శి నివేదిక, ఆర్థిక నివేదిక సమర్పించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా యు.సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎ.నాగేశ్వరరావు, ఆర్థిక కార్యదర్శిగా ఆర్వీ లక్ష్మయ్య, గౌరవాధ్యక్షులుగా కె.నరసింహారావు, ఉపాధ్యక్షులుగా సీ.హెచ్.వెంకటేశ్వరరెడ్డి, ఎం.సునీత, డి.స్టాలిన్ బాబ్, కె.ధనలక్ష్మీ, మహిళా కన్వీనర్‌గా ఆర్.నిర్మలా కుమారి, సీపీఎస్ కన్వీనర్‌గా ఎస్.కల్పన, కార్యదర్శులుగా కె.జయప్రదాదేవి, వసుంధరా దేవి, స్వరూపలక్ష్మీ, జిల్లా కౌన్సిలర్స్‌గా డీకే సుబ్బారెడ్డి, ఎం.జోసఫ్, కె.కృష్ణ, బి.అరుణ్ కుమార్, రవి, పి.శ్రీనివాసరావు, జయరాజ్, వై.మస్తాన్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సతీష్ కుమార్ కేసును సీబీఐకి అప్పగించాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్ హత్యకు నిరసనగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొరేళ్ల బసవేశ్వర రావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు ఇందుర్తి శివన్నారాయణ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుమ్మర శాలివాహనులు, బీసీ సంఘాలను కలుపుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు.సతీష్ కుమార్ హత్య చేసిన నిందితులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. సతీష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును సీబీఐకి అప్పగించి న్యాయం చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. జిల్లా నాయకులు పొరళ్ల సాంబశివరావు, పిడతల నాగమల్లేశ్వరరావు, మామిళ్ళపల్లి సుబ్బారావు, చింతగుంట్ల కాశయ్య, వరికల్లు నాగమల్లేశ్వరరావు, నిడిమోలు లక్ష్మణ్, చిరతనగండ్ల భూలక్ష్మి, ఇందుర్తి వాసంతి, పొరెళ్ళ అనిత, బీసీ నాయకులు అంగిరేకుల వరప్రసాద్, దేవళ్ళ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గుంటూరు జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం అందజేశారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కలుషిత తాగునీరు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు నగర ప్రజలకు స్వచ్ఛ మైన తాగునీరు అందించ డంలో మున్సిపల్ కార్పొరేషన్ తీవ్ర అలసత్వాన్ని ప్రదర్శి స్తుందని 'ది గుంటూరు సిటీ మున్సిపల్ రేట్ పేయర్స్ అసోసియేషన్' అధ్యక్షులు ఒరుగంటి నారాయణరెడ్డి తెలిపారు. గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశానికి ఒరుగంటి నారాయణ రెడ్డి హాజరై మాట్లాడారు. గుంటూరు నగర ప్రజలకు నేరుగా శుద్ధి చేసిన కృష్ణానది జలాలను పైపులైన్ ద్వారా తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ సగానికి పైగా మంగళగిరి ఓపెన్ ఛానల్ నుండి కలుషితమైన నీటిని తీసుకుంటున్నారని ధ్వజమెత్తారు. తక్కెళ్ళపాడు హెడ్ వాటర్ వర్క్స్ నుండి 132 ఎం.ఎల్.డి, జాగర్లమూడి నుండి వచ్చే 10 ఎం.ఎల్.డిలతో కలిపి మొత్తం 142 ఎం.ఎల్.డిల త్రాగునీరు ప్రజలకు అందుబాటులో ఉన్నప్పటికీ లోపభూయిష్టమైన సరఫరా వ్యవస్థతో అంతరాయం కలగకుండా నగరం మొత్తానికి శుద్ధ జలాన్ని అందించలేకపోతున్నారని విమర్శించారు.తద్వారా సక్రమించే అతి సారం, కలరా లాంటి ఉదరకోశ వ్యాధులతో ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని వాపోయారు. రేట్ పెయర్స్ అసోసియేషన్ సభ్యులు కనపర్తి రాఘవరావు మాట్లాడుతూ డివిజన్ల పరిధిలో గల సమస్యలను సచివాలయ ఏమినిటీస్ సెక్రటరీల దృష్టికి తీసుకువెళ్లా లంటే వాళ్లను సులువుగా గుర్తించేందుకు వీలుగా గుర్తింపు కార్డులు ధరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.ధనుంజయరెడ్డి మాట్లాడుదూ పలు రకాల సేవల పేరిట సామాన్య ప్రజల నడ్డి విరిచేలా పన్నులు విధించి ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్న మున్సిపల్ కార్పొరేషన్ నగర ప్రజలకు కనీసం స్వచ్ఛమైన తాగునీటినైనా అందించేలా చర్యలు చేపట్టి ప్రజారోగ్యాన్ని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రేట్ పేయర్స్ అసోసియేషన్ సభ్యులు వల్లూరి సదాశివరావు, చావా శివాజీ, అందుగుల గోపి, మోహనమురళి హరిరావు, రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ఆసరాగా ఈఎస్ఐ సేవలు

విశాలాంధ్ర-పెదకాకాని : కార్మికులు, వారి కుటుంబాలకు ఆరోగ్య, ఆర్థిక భద్రత అందించడానికి ఈఎస్ఐ అనేక ప్రయోజనాలను అందిస్తుందని పెదకాకాని ఈఎస్ఐ డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సవలం అఖిల దాస్ అన్నారు. వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలజికల్ యూనివర్సిటీలో ఈఎస్ఐ పథకంపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈఎస్ఐ చందాదారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈఎస్ఐ పథకం కేవలం వైద్య సదుపాయాలకు మాత్రమే కాదని అంతకుమించిన ప్రయోజనాలు మరెన్నో ఉన్నాయని తెలిపారు. నెలకు రూ.21 వేల లోపు వేతనం పొందే వారందరూ ఈ పథకానికి అర్హులని తెలిపారు. కార్మికులకు అనారోగ్యం లేదా ప్రమాదం జరిగినప్పుడు ఈఎస్ఐ ద్వారా భృతిని పొందవచ్చని అన్నారు. స్త్రీలకు ప్రసూతి సమయంలో ఈఎస్ఐ ద్వారా ఆర్థిక సాయం పొందవచ్చని వివరించారు. అర్హులైన వారికి పూర్తి ప్రయోజనాలు అందేలా అవగాహన కల్పించటమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని తెలిపారు. అనంతరం డాక్టర్ అఖిలను వీవీఐటీయూ డీన్ ఫైనాన్స్ డాక్టర్ కె.సత్యనారాయణ సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెదకాకాని ఈఎస్ఐ డిస్పెన్సరీ జూనియర్ అసిస్టెంట్ ఏ.రాజేష్, ల్యాబ్ టెక్నీషియన్ భూమన అశోక్ చక్రవర్తి పాల్గొన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్‌లో వివా విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-పెదకాకాని: విశాఖపట్నం నగరం నందు నవంబర్ 7,8 తారీఖులలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, న్యూఢిల్లీ ఆధ్వర్యంలో విజ్ఞాన్ స్టీల్ సిటీ పబ్లిక్ స్కూల్ నందు నిర్వ హించిన రీజియనల్ సైన్స్ ఎగ్జిబిషన్ 2025-26 నందు వివా విద్యార్థులు బండి మిత్రశ్రీ, అక్కినేని రన్విత రూపొందించిన " స్మార్ట్ సెల్ఫ్ క్లీనింగ్ యూరినల్ సిస్టమ్ యూజింగ్ ఫోటో కేటాలసిస్ ఫర్ సస్టైనబుల్ శానిటేషన్" ప్రాజెక్ట్ గ్రీన్ ఎనర్జీ విభాగం నందు ప్రథమ స్థానం దక్కించుకుని జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు వివా ది స్కూల్ వైస్ చైర్మన్ వాసిరెడ్డి మహాదేవ్ తెలిపారు. ఆవిష్కరణాత్మక ఆలోచన, శాస్త్రీయ విశ్లేషణ, సామాజిక ప్రయోజనం, భవిష్యత్తు రూపకల్పన వంటి అంశాలను న్యాయనిర్ణేతలు పరిగణలోనికి తీసుకొని ఈ ప్రాజెక్టుకు ప్రథమ స్థానం కల్పించారని తెలిపారు. పబ్లిక్ శానిటేషన్ రంగంలో రోజువారీగా ఎదురయ్యే సమస్యలు నీటి వృథా, అపరిశుభ్రత, సూక్ష్మ క్రిముల పెరుగుదల వంటి సమస్యలను పరిష్కరించడానికి కాంతి ప్రభావంతో ఫోటో కెటాలసిస్ విధానంతో యూరినల్ ఉపరితలాలను ఆటోమేటిక్ గా శుభ్రం చేసే ఆవిష్కరణకు ఈ ఎగ్జిబిషన్ నందు ప్రథమ బహుమతి లభించిందని వివరించారు.అనంతరం మిత్రశ్రీ, రన్వితను చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, డైరెక్టర్ ఎల్లి కమాండర్ కె.ఎస్‌రావు, ప్రిన్సిపాల్ సి.హెచ్ సరళ, ప్రాజెక్ట్ మెంటర్ వై. ప్రసాదరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

చిన్న జీయర్ స్వామి దర్శించుకున్న జీవి దంపతులు



విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక బోస్ బొమ్మ సెంటర్ వద్ద ఉన్న జీయర్ నిలయానికి పద్మభూషణ్ శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి సోమవారం నిలయానికి వచ్చారు. ఆయన నిర్వాహకురాలు భవనాసి మల్లిక పరమపదోత్సవానికి ముఖ్య అతిథులుగా, ఆధ్యాత్మిక గురువు అయిన శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి పాల్గొన్నారు. వినుకొండలో భవనాసి మల్లిక దైవ భక్తి సేవలో నిమగ్నమై ఎంతో సేవలందించారని ఎంతో అమోఘం అని కొనియాడారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు. చిన్న జీయరు స్వామి ఆశీర్వ చనం పొందిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, లీలావతి, వార్డు కౌన్సిలర్స్ షకీలా దస్తగిరి, పీవీ సురేష్ బాబు నిలయంలో భవనాసి మల్లిక పరమపదోత్సవ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరై చిన్న జీయరు స్వామి ఆశీర్వచనలు పొందారు. ఈ కార్యక్రమంలో బావనాసి మల్లిక ప్రసాద్, బొగ్గవరపు ముత్తు శ్రీనివాసరావు, స్వాతి, అచ్యుత శ్రీధర్ బాబు, శ్వేత, భక్తులు శిష్యులు, ప్రజలు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - అమరావతి: నాటి సమాజంలో డిజిటల్ గ్రంథాలయ లా అభివృద్ధి తదితర అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు మండల కేంద్రమైన అమరావతిలోనే శాఖా గ్రంథాలయంలో సోమవారం నిర్వహించారు. గ్రంథాలయ ఇన్చార్జి ఎం వెంకాయమ్మ సారథ్యంలో సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న రుగ్మతలను రూపుమాపే విధంగా విద్యార్థులలో ఆలోచన సరళి పెంపొందించే విధంగా వ్యాసరచన విధి విధానాలు ఉండాలన్నారు.

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ గుంటూరు బ్రాంచ్‌ను సందర్శించిన వెలగలేటి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ గుంటూరు బ్రాంచ్‌ను వెలగలేటి గంగాధర్ సోమవారం సందర్శించారు.బ్రాంచ్ మేనేజర్ పవన్ సాదరంగా స్వాగతం పలికారు. ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్ సుభద్రను మర్యాద పూర్వకంగా కలిశారు. క్రెడిట్ సొసైటీలో బ్రాహ్మణులకు ఇంటి, బంగారంపై ఇచ్చే రుణాలు, బ్రాహ్మణ మహిళలకు రుణాలు, బ్రాహ్మణ యువత చిరు వ్యాపారాలు పెట్టుకోవడానికి రుణాలు, అర్చకులకు అర్చక మిత్ర, పురోహిత మిత్ర పథకము బ్రాహ్మణ కార్పొరేషన్, క్రెడిట్ సొసైటీ మరింత బలోపేతం, క్రెడిట్ సొసైటీ సభ్యత్వాలు చేయడానికి ఏవిధమైన చర్యలు తీసుకోవాలని దానిపై సొసైటీ మేనేజర్‌తో చర్చించారు. బ్రాంచ్ మేనేజర్ పవన్, చలపతి, బీజేపీ రాష్ట్ర పబ్లిసిటీ అండ్ లిటరేచర్ కన్వీనర్ పాలపాటి రవికుమార్, సీనియర్ నాయకులు ఈమని మాధవరెడ్డి, జితేంద్ర గుప్తా, ప్రతాప ప్రసాద్, జంధ్యాల సాయి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

20, 21, 22 తేదీల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పైప్ లైన్ పై ఏర్పడిన లీకు మరమత్తుల కోసం ఈ నెల 20వ తేదీ ఉదయం నుండి హెడ్ వాటర్ వర్క్స్ ఫిల్టరేషన్ పాయింట్ ని నిలిపి వేయడం జరుగుతుందని, దీని వలన 20 నుండి 22వ తేదీ వరకు నగరంలో త్రాగునీటి సరఫరాకి అంతరాయం కల్గుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరమత్తు పనుల వలన నగరంలోని నెహ్రూ నగర్, శారదా కాలనీ, వసంతరాయపురం, హెచ్ఎల్ఆర్, హనుమయ్య నగర్, స్తంభాల గరువు, శ్యామల నగర్, గుజ్జనగుండ్ల, కోర్ట్ కాంపౌండ్, ఏటి అగ్రహారం, మార్కెట్ యార్డ్, హౌసింగ్ బోర్డ్, బిఆర్ స్టేడియం, నల్లచెరువు, శ్రీనివాసరావుతోట, కెవిపి కాలనీ, రాజీవ్ గాంధీ నగర్, తారకరామ నగర్ రిజర్వాయర్ల పరిధిలో 20వ తేదీ నుండి 22వ తేదీ ఉదయం వరకు తాగునీటి సరఫరా జరగదని, 22వ తేదీ సాయంత్రం పాక్షికంగా, ఆదివారం ఉదయం నుండి యధావిధిగా సరఫరా జరుగుతుందని తెలిపారు. నగర ప్రజలు గుంటూరు నగరపాలక సంస్థకు సహకరించి ముందుగా తగిన ఏర్పాట్లు చేసుకొనవలసినదిగా కోరారు.

హంతకులను అరెస్టు చేయాలి

విశాలాంధ్ర-గుంటూరువైద్యం : నిజాయితీ గల ఆఫీసర్ సతీష్ కుమార్‌ను చంపిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక జనసేవా సంఘం ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ కుటుంబానికి న్యాయం జరిగే వరకు ప్రజా సంఘాలు మద్దతుగా నిలుస్తాయని పేర్కొన్నారు. సతీష్ కుమార్‌ను చంపిన వారిని అరెస్ట్ చేయాలంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుమ్మరి శాలివాహన సంఘం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక జనసేవ సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పరకామణి అవినీతి కేసులో సీఐడీ ముందు తాను వాంగ్మూలం ఇచ్చేందుకు రైల్లో బయలుదేరిన సతీష్ కుమార్‌ను తిరుపతి దగ్గరలో ఆయనను చంపటం దారుణమన్నారు. బహుజన మహసభ సెంట్రల్ కమిటీ కార్యదర్శి జిఆర్ భగత్‌సింగ్ మాట్లాడుతూ పేద కులంలో పుట్టి కష్టపడి చదువుకొని ఉన్నతాధికారిగా, నిజాయితీ ఆఫీసర్‌గా పని చేస్తున్న సతీష్ కుమార్‌ని చంపడం అంటే నిజాయితీని చంపటమేనన్నారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా రజకజన సేవా సంఘం నాయకులు వట్టికూటి సాంబయ్య, రజక మహిళా నాయకురాలు పెనుమాక రమాదేవి, గుంటూరు కుమ్మరి శాలివాహన సంఘం అధ్యక్షులు అంకమ్మరావు, సంఘ నాయకులు రవి కుమార్, వెంకటరత్నం, బుజ్జమ్మ, లక్ష్మి, జయసుధ, మానేపల్లి దుర్గారావు, గంటా ప్రభుదాసు, విప్పర్ల ముత్తయ్య, షేక్ సైదా, నల్లపు నీలాంబరం, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై దృష్టి సారించండి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ ఎస్)లో స్వీకరిస్తున్న అర్జీల పట్ల పూర్తి స్థాయి శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో గల ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలితో కలసి పీజీఆర్ఎస్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారు లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కా రానికి అర్జీలు అందజేస్తారని, వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. ప్రతి సమస్యను నిశితంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని, అయితే కొంత మంది అధికారులు పూర్తి స్థాయిలో శ్రద్ధ వహిస్తున్నట్లు కనిపించడం లేదని, అటువంటి వాటిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొన్ని సార్లు క్రింది స్థాయి సిబ్బంది పర్యవేక్షణ కనిపిస్తుందని, సరైన సమాచారం ఇవ్వడం లేదని, సమస్య కొనసాగుతోందని పేర్కొన్నారు. అర్జీలు అందజేస్తున్న ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా వ్యవహరించాలని ఆదేశించారు. పద్ధతులు మార్చు కోవాలని, స్వయంగా పర్యవేక్షణ చేయాలని.. సమస్యల పరిష్కారం పట్ల దృష్టి సారించి పరిష్కారం చేయాలని లేదా దాని పరిస్థితి స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్‌కు 247 అర్జీలు అందాయి. గుంటూరులో నిలిచి పోయిన అంబేద్కర్ భవన్ నిర్మాణ పనులను వెంటనే పూర్తిచేసి భవనాన్ని ప్రారంభించాలని, ఇటీవల మొంథా తుఫానులో పంటలు నష్టపోయిన కౌలు రైతులకు పంట నష్టపరిహారం అందించాలని వివిధ సంఘాల నాయకులు కలెక్టర్‌కు అర్జీలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్పీకర్ వ్యాఖ్యలు శోచనీయం

విశాలాంధ్ర-దుగ్గిరాల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలులో ఉన్న చట్టాలను తుంగలో తొక్కి విశాఖ బీచ్ లో పెగ్గులు వేసే సంస్కృతి రావాలని గౌరవనీయమైన హోదాలో ఉన్న అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు వ్యాఖ్యానించడం శోచనీయమని వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని ఆవేదన వ్యక్తంచేశారు. మండల కేంద్రం దుగ్గిరాలలో సోమవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న చట్టబద్ధమైన నిబంధనలను తుంగలో తొక్కి గోవా బీచ్ లాగా విశాఖ బీచ్ లో కూడా మార్పులు చేసి పెగ్గులు వేసే సంస్కృతి తీసుకురావాలని, చట్టాలను తయారు చేసే అసెంబ్లీ స్పీకర్ స్థానంలో ఉండి వ్యాఖ్యానించడం ఎంత వరకు సమంజసమో అంతరాత్మను ప్రశ్నించు కోవాలన్నారు. రాష్ట్రంలో పరిపాలన సజావుగా చేయించాల్సింది పోయి, విశాఖ బీచ్ ను గోవా లాగా మార్చాలని, రాష్ట్రంలో లిక్కర్, పేకాట, క్యాసినో విషయంలో ఉన్న నిబంధనలను సరళీకృతం చేసి బీచ్ లో పర్యాటకుల కోసం అభివృద్ధి చేయాలని స్పీకర్ పేర్కొన్నడం స్పీకర్ స్థాయికి తగదన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే మత్తు పదార్థాలకు బానిసలైన అల్లరిమూకలు కొందరు మత్తులో విచక్షణ కోల్పోయి మహిళలపై, చిన్నారులపై అఘాయిత్యాలు పెచ్చరిల్లిపోతున్నాయని అన్నారు. వారి రక్షణ కోసం మరింత పటిష్ట చర్యలు చెప్పాల్సి ఉన్నారు. ఇప్పటికైనా అభ్యంతరకరమైన వ్యాఖ్యలను వెనక్కు తీసుకుని రాష్ట్ర పరువు ప్రతిష్టలు కాపాడాలన్నారు.

నెహ్రూరోడ్డు గ్రంథాలయంలో కవి సమ్మేళనం

విశాలాంధ్ర- తెనాలి : నెహ్రూరోడ్డులోని శాఖ గ్రంథాలయంలో కొనసాగుతున్న వారోత్సవాలలోభాగంగా సోమవారం కవి సమ్మే ళనం జరిగిందని ఇన్‌ఛార్జ్ గ్రంథాలయ అధికారి యస్.లావణ్య సుధ తెలిపారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు లక్కరాజు లక్ష్మణరావు విద్యాభివృద్ధిలో గ్రంథాలయాల పాత్ర అనే అంశం మీద కవి సమ్మేళనం నిర్వహించారు. కొప్పరాజు విజయసారధి, ఈఎల్‌వి. అప్పారావు విష్ణుమొలకల భీమేశ్వరప్రసాద్, అయినాల మల్లేశ్వరరావు, చింపయ్య మాస్టారు, యం.వి.రఘునాథరావు, చందు సూర్య, మొవ్వా సుబ్బారావు తదితరులు తమ కవితలను వినిపించారు. కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, కె.పూర్ణచంద్రరావు, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

‘ఇక్కడే జీవనోపాధి-ఇక్కడే స్థలం కావాలి’

- కేవీఎల్ రావు కాలనీ వాసుల విజ్ఞప్తి

విశాలాంధ్ర-మంగళగిరి : తాడేపల్లి కేవీఎల్ రావు కాలనీ ఇళ్లు తొలగించడంపై ప్రత్యామ్నాయ స్థలం కేటాయి ంచాలని, కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు రెండు సెంట్లు స్థలం ఇవ్వాలని కోరుతూ సోమవారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. గత 40 సంవత్సరాల నుంచి అక్కడ ఇల్లు వేసుకుని నివాసం ఉంటున్న కుటుంబాలను ఐరన్ బ్రిడ్జి నిర్మాణం కోసం తొలగించడం అన్యాయమని విన్నవించారు. అక్కడ నివాసం ఉంటూ విజయవాడలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని చెప్పారు. ఉన్నపలంగా ఇల్లు తొలగిస్తే తాము ఎలా బ్రతకాలని కమిషనర్‌ను వేడుకు న్నారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, సీపీఎం గుంటూరు జిల్లా నాయకులు డి.శ్రీనివాస్ కుమారి మాట్లాడుతూ పేదల ఇళ్లను తొలగించడం దారుణమన్నారు. తొలగించిన పేద కుటుంబాలకు ప్రకాష్ నగర్, ఆత్మకూరు గ్రామ పరిధిలో ఉన్న స్థలాల్లో స్థలం ఇస్తామని అధికారులు చెప్పడం సబబు కాదన్నారు. ఒక ప్రాంతంలో 66 గజాలు, మరొక ప్రాంతంలో 72 గజాలు ఇస్తామంటు న్నారని ఇది ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు కూటమి నాయకులు రెండు సెంట్లు పేదలకు ఇళ్ల స్థలం ఇస్తామని చెప్పారని, ఆ మేరకు స్థలం ఇచ్చి, ఇల్లు తొలగించిన అందుకు నష్టపరిహారం, రుణం సౌకర్యం కల్పించాలని కోరారు. కేవీఎల్ రావు కాలనీ వాసులకు న్యాయం చేయాలని కోరారు. బాధిత కుటుంబాలకు అన్యాయం చేయకుండా చూడాలని కోరారు. తాడేపల్లి మండలం వైసీపీ అధ్యక్షులు డి.వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నష్ట పరిహారంతో పాటు, రెండు సెంట్లు స్థలం ఇవ్వాలన్నారు. సీఆర్‌డీఏ పరిధిలో ఉన్న భూముల్లో కేవీఎల్ రావు కాలనీ పేదలకు ఇళ్ల స్థలం ఇవ్వవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా కొంతమంది బాధిత కుటుంబాలు మాట్లాడుతూ ఉన్నపలంగా ఇల్లు తొలగిస్తే ఎలా అని ప్రశ్నించారు. పేదల ఇల్లు తొలగిం చడం లేదని, ఎక్కడ ఇల్లు వేసుకొని నివాసముంటున్న ప్రాంతంలోనే ఇళ్ల పట్టాలు ఇస్తామని మంత్రి నారా లోకేష్ శిలాఫలకం కూడా వేయడం జరిగిందని అన్నారు. ఆ మేరకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని వారు కోరారు. కార్యక్రమంలో సీపీఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెళ్ల వెంకటయ్య, సీపీఎం నాయకులు డి.విజయభాస్కర రెడ్డి, కె.రామకృష్ణ, బర్నబాసు, వైసీపీ నాయకులు సిహెచ్ మధు శ్రీనివాస్, కాలనీవాసులు ఎం.ప్రమీల, టి.శివపార్వతి, ఎం.అన సూయ, పి.రిజ్వానా, జి.శైలజ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల నిర్లక్ష్య పార్కింగ్‌పై పోలీసుల దృష్టి

విశాలాంధ్ర-మంగళగిరి : ఆత్మకూరు గ్రామ పరిధిలోని కోక కోలా ఫ్యాక్టరీ సమీపంలో రోడ్డు భద్రత సమస్యలు అధికమవుతున్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఫ్యాక్టరీ రోజువారీ కార్యకలాపాల కోసం సుదూర ప్రాంతాల నుంచి భారీ వాహనాలు, లారీలు తరచుగా గ్రామానికి చేరుకుంటుండటంతో ఇవి రహదారి ఇరువైపులా నిర్లక్ష్యంగా పార్క్ చేయడం స్థానిక ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తోంది. ట్రాఫిక్‌కు అంతరాయం కలగ డంతో పాటు ప్రమాదాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏవీ బ్రహ్మంతో కలసి గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ సోమవారం కోక్ కోల ఫ్యాక్టరీ సెక్యూరిటీ సిబ్బందితో సమావేశమై తగు సూచనలు జారీ చేశారు. రహదారిపై వాహనాలను నిలపకుండా చూడాలని, పార్కింగ్ కోసం నిర్ణయించిన ప్రదేశాలను మాత్రమే వినియోగించా లని వారు ఆదేశించారు. రోడ్డుపై నిర్లక్ష్యంగా నిలిపే భారీ వాహనాల కారణంగా జరిగే ప్రమాదాలకు సంబంధిత డ్రైవర్లపైనే కాకుండా ఫ్యాక్టరీ నిర్వాహణపైనా బాధ్యత ఉంటుందని వారు స్పష్టం చేశారు. అదేవిధంగా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నిలిపే వారిపై మోటార్ వాహన చట్టం కింద చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పాఠశాలల అభివృద్ధే లక్ష్యం

విశాలాంధ్ర-మాచర్ల : విద్యార్థుల చదువులకు మౌలిక వసతులు ఆటంకం కాకూడదని బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఫౌండర్ డైరెక్టర్ షేక్ చాంద్ పాషా అన్నారు. సోమవారం పట్టణంలోని ఎంపీపీఎస్ ఎస్టీ కాలనీ పాఠశా లలో ఏర్పాటుచేసిన మినీ డైనింగ్ హాల్ ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా చాంద్ పాషా మాట్లాడుతూ పేదరికం వల్ల వస తులు లేక ఏ విద్యార్థి చేసువుకునే అవకాశాన్ని కోల్పోకూడదు అని సదుద్దేశంతో ఈ ప్రాంత లోని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కొరకు కృషి చేస్తున్నాం అని తెలిపారు. చదువు కున్న ప్రతి విద్యార్థి ఎంతో అభివృద్ధి చెంది ఉన్నత స్థాయిలోకి వెళ్లాలని ముఖ్యంగా ఆడపిల్ల మనో ధైర్యం కోసం అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. అనంతరం చాంద్ పాష, ఎంఈఓ కోట్ల కోటేశ్వరరావు, పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.ప్రసాద్, సంస్థ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ జె. గంగాధరబాబు, శాస్త్రి, చిన్ని మరియు ప్రకాష్, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

కొమెరపూడి వాసికి డాక్టరేట్

విశాలాంధ్ర- సత్తెనపల్లి: పల్నాడు జిల్లా సత్తెనపల్లి రూరల్ మండలంలోని కొమెరపూడి గ్రామానికి చెందిన దివ్వెల సత్యనారాయణకు డాక్టరేట్ లభించింది. కొమెర పూడి గ్రామానికి చెందిన దివ్వెల సత్యనారాయణ ప్రకా శం జిల్లా మార్కాపురం పట్టణంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇ.సి. ఇ విభాగాధిపతి దివ్వెల సత్యనారా యణ కు డాక్టరేట్ లభించింది. జె.ఎస్ యూనివర్సిటీ (ఫిరోజాబాద్)నుంచి పి. హెచ్ డి పట్టా సాధించారు. సత్యనారాయణ ఇ.సి. ఇ విభాగంలో బోధన ,పర్యవేక్షణ , ప్రాజెక్టు మార్గదర్శ నం ,ప్రయోగశాల అభివృద్ధి వంటి రంగాల్లో నిరంతరం నాణ్యతను చూపుతూ పనిచేశారు. విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం పెంచడంలో ఆయన చేసిన కృషిని నిర్వహణ ప్రత్యేకంగా గుర్తించింది. ఈ సందర్భంగా కొమెరపూడి కి చెందిన పలువురు అభినందనలు తెలిపారు. మా గ్రామ వాసికి డాక్టరేట్ లభించటం చాలా సంతోషంగా ఉందని అన్నారు.అలాగే కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు లు అభినందనలు తెలిపారు.

వీజే డిగ్రీ కాలేజీ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి వీజే డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పరిసర గ్రామమైన ఆత్మ కూరులో సోమవారం ప్రత్యేక శిక్షణ శిబిరం జరిగింది. ప్రధాని నరేంద్ర మోదీ(అక్టోబర్ 2, 2014) స్వచ్ఛ భారత్ పిలుపు మేరకు దేశ పరిశుభ్రతలో యువత తమ వంతు పాత్ర పోషించాలనే భావంతో ఈ పరిశుభ్రత కార్యక్రమాన్ని వలంటీర్లు నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ ప్రగడ రాజశేఖర్ హాజరై విద్యార్థుల్లో నూతనోత్సాహాన్ని నింపారు. దేశ భవి ష్యత్తు యువతలోనే ఉందని, యువత చెడు మార్గాల వైపు దారి తప్పకుండా సేవా మనోభావంతో ముందుకు సాగితే సమాజం అభివృద్ధి సాధిస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ నాదెళ్ల శ్రీనివాస రావు మాట్లాడుతూ విద్యార్థులు పరిశు భ్రత కార్యక్రమంలో చురుకుగా పాల్గొనడం అభినందనీయమన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మరెంత మంది విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో భాగస్వా ములు కావాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ గంజి లక్ష్మీ పరిసరాల పరిశు భ్రత ప్రాముఖ్యతతో పాటు విద్యార్థుల సామాజిక బాధ్యతను వివరించారు. వలంటీర్లు గ్రామంలోని పలు ప్రాంతాల్లో చెత్తను తొలగించి, పొడి, తడి చెత్త వేరు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను గ్రామస్తులకు తెలియజేశారు. వీధుల్లో గుంతలు ఉన్న ప్రాం తాల్లో రోడ్లను ప్రయాణానికి అనుకూలంగా సరి చేశారు. వాటర్ బెడ్‌ను శుభ్రపరచి అక్కడ పెరిగిన చెట్లు, గడ్డిని తొలగిం చారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు శిఖ, శంకర్ జి, సురేష్ బాబు పర్యవేక్షించారు. గ్రామ పెద్దలు, వాటర్ బెడ్ నిర్వాహకులు పాల్గొని విద్యార్థుల సేవా భావాన్ని మెచ్చుకొని కళాశాల సిబ్బందిని అభినందించారు.

ముగిసిన అండర్-19 కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర-వినుకొండ : అంతర్ జిల్లాల కబడ్డీ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులంతా భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడాలని, ఆ స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక శాసనసభ్యులు జీవి ఆంజనేయులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ తరఫున స్వర్ణ పతకాలు సాధించే దాంట్లో వారంతా ముందుండాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. వినుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 3 రోజుల పాటు జరిగిన అండర్ -19 అంతర్ జిల్లాల బాలబాలికల కబడ్డీ పోటీలు సోమవారం అట్టహాసంగా ముగిశాయి. పోటీల ముగింపు వేడుకకు వినుకొండ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, ఆయన సతీమణి లీలావతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విజేతలు, రన్నరప్ జట్లను సత్కరించి, ట్రోఫీలు, మెడల్స్, ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేశారు. అంతకు ముందు ప్రేక్షకులతో పాటు గ్యాలరీలో కూర్చుని జీవీ దంపతులు ఫైనల్ మ్యాచ్‌లను ఆసక్తిగా వీక్షించారు. ఫైనల్లో బాలుర విభాగంలో విజేతగా నిలిచిన గుంటూరు జట్టుతో పాటు రన్నరప్ వైఎస్సార్ కడప జట్టు.. బాలికల విభాగంలో విజేతగా నిలిచిన అనంతపురం జట్టుతో పాటు రన్నరప్‌గా నిలిచిన నెల్లూరు జట్టుకు కూడా ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జీడీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రీటర్మ్ బేబీస్‌కు ప్రాణం పోశారు

- 3,100 మందికి పైగా నవజాత శిశువులకు పునర్జన్మ

- వైద్య చరిత్రలో ఇదొక మైలురాయి

- ప్రతిభ చూపిన విజయవాడ రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్య బృందం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట:- సాధారణంగా నవజాత శివశువులు తల్లి గర్భం నుంచి బయటకు వచ్చిన తరవాత కిలో బరువు పైనే ఉంటారు. కానీ.. కిలో కంటే తక్కువ బరువున్న శిశువులను రక్షించడం వైద్యులకు ఒక సవాల్. అలాంటి సవాల్‌ను అధిగమించడంలో రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్య బృందం సరికొత్త రికార్డును సృష్టించి మూడు వేల మందికి పైగా ప్రీటర్మ్ శిశువులకు ప్రాణం పోసి పూర్తి ఆరోగ్యాన్ని ప్రసాదించారు. ఈ సందర్భంగా కరెన్సీనగర్‌లోని రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో సోమవారం జరిగిన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హాస్పిటల్ క్లీనికల్ డైరెక్టర్ డాక్టర్ రామప్రసాద్ శిష్టా, మాట్లాడుతూ, రెయిన్‌బో హాస్పిటల్స్ అన్నిటిలో కలిపి ఇప్పటివరకు 3,100 మందికి పైగా నెలలు నిండకుండానే పుట్టిన ప్రీటర్మ్ బేబీస్‌కి చాలా క్లిష్టమైన ట్రీట్‌మెంట్‌ను విజయవంతంగా అందించామని పేర్కొన్నారు. అతి తక్కువ బరువుతో పాటు అనేక ఆరోగ్య సమస్యలతో పుట్టే ఈ చిన్నారుల కోసం తమ దగ్గర ఉన్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో కూడి వైద్య పరికరాలు, స్పెషలిస్ట్ డాక్టర్లు, నర్సింగ్ టీమ్ సహకారంతో ఇది సాధ్యమైందని చెప్పారు. ప్రముఖ నియోనాటాలజిస్టులు డాక్టర్ వంశీ శివరామరాజు, డాక్టర్ బి.ఎస్.సి.పి. రాజు, డాక్టర్ పి.బ్రజేష్ణ మాట్లాడుతూ, సీనియర్ కన్సల్టెంట్‌లు 24 గంటలు పాటు అందుబాటులో ఉంటూ ప్రీటర్మ్ బేబీస్‌కి కావాల్సిన క్లిష్టమైన వైద్యాన్ని అడ్వాన్స్‌డ్ ఎన్ఐసీయూ టెక్నాలజీస్‌ని ఉపయోగించి ప్రపంచ స్థాయి నాణ్యత మరియు సక్సస్ రేటుతో అత్యుత్తమ నియోనాటలజీ సేవలు విజయవాడ రెయిన్‌బో హాస్పిటల్‌లో అందిస్తున్నామని పేర్కొన్నారు. మదర్స్ మిల్క్ బ్యాంక్ తమ హాస్పిటల్ ప్రత్యేకతని తెలిపారు. ఫెసిలిటీ డైరెక్టర్ డాక్టర్ వి.ప్రసాద్ మాట్లాడుతూ, పిల్లలు కోసం పీఐసీయూ, పిడియాట్రిక్ సూపర్ స్పెషాలిటీ, పిడియాట్రిక్ సర్జరీ విభాగాలలో సీనియర్ కన్సల్‌టెంట్ వైద్యులు సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. మహిళల కోసం ఆబ్‌స్టెట్రిక్స్, ఫీటల్ మెడిసిన్, గైనకాలజీ సేవలను డాక్టర్ ఉమా మిక్కిలినేని, డాక్టర్ నిరూపమ వడ్డి ఇతర మహిళా వైద్య బృందం అందిస్తున్నారని తెలిపారు. బర్త్ రైట్ ఫెర్టిలిటీ ద్వారా సంతాన లేమితో బాధపడే దంపతుల కోసం ఐయుఐ, ఐవిఎఫ్ మరియు ఇతర అత్యాధునిక వైద్య సేవలను అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ ప్రిమిచ్యూర్ డే సెలబ్రేషన్స్ విజయవాడ రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో ఘనంగా నిర్వహించారు.

దేవాలయాల్లో పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర, కూచిపూడి : కార్తీక మాసం బహుళ త్రయోదశి చివరి సోమవారం కావటంతో దేవాలయాలలో భక్తులు పోటెత్తారు. వాతావరణం అనుకూలంగా ఉండటంతో మహిళలు తమ కుటుంబ సభ్యులతో అధిక సంఖ్యలో తరలివచ్చి దీపాలు వెలిగించుకొని ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం వేకువజాము నుంచి తరలివచ్చిన భక్తులు అర్చకులు నిర్వహించిన శివాభిషేకాలనుతిలకించారు. అలాగే మహిళలు ఉసిరి చెట్టు, మారేడు చెట్టు వద్ద దీపాలు వెలిగించి పూజలు చేసుకుని లలిత పారాయణ నిర్వహించారు. సాయంత్రం కూడా ప్రదోష సమయంలో దీప పూజలు నిర్వహించి పలువురు మహిళలు కార్తీక మాసం నోములు చేసుకున్నారు. అలాగే ఉపవాస దీక్ష వహించిన భక్తులు రాత్రి దీపాల అనంతరం ఉపవాసదీక్ష విరమించారు. కూచిపూడి శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయం లో కూచిపూడి తో పాటుపొరుగుప్రాంతాలనుండి తరలివచ్చిన భక్తులతో సందడిగా మారింది. అర్చకులు పెనుమూడి పూర్ణచంద్రశేఖర శర్మ, పెనుమూడి సతీష్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో విశేష పూజలు చేసి పంచామృతాలతో పాటు గంధం పొడితోఅభిషేకం, మధుర రసాలతో అభిషేకం నిర్వహించారు.మండలంలోని నిడుమోలు, చినముత్తేవి, అయ్యంకి, యద్దనపూడి, పెదపూడి, కూచిపూడి, గూడపాడు, మొవ్వ, మొవ్వపాలెం, కోసూరు, కాజ గ్రామాలలో గల శివాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆర్చరీలో రాష్ట్రస్థాయికి ..

విశాలాంధ్ర-పమిడిముక్కల: పమిడిముక్కల జడ్పీ పాఠశాల విద్యార్థులు ఆర్చరీ లో రాష్ట్ర స్థాయి కి ఎంపికైనట్లు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు యం.శ్రీకుమార్ తెలిపారు.ఈ సందర్భంగా విజయవాడ లోని ఓల్గా ఆర్చరీ అకాడమీ లో జూనియర్ ఇండియన్ రౌండ్ విభాగంలో సిహెచ్.రఘునాద్ ఎస్.సుశాంత్ ఎస్.కౌసిక్ డి.హర్షవర్ధన్ డి.సాయిశ్రీ శ్రీవల్లి జి. శ్రీలక్ష్మి ప్రియ ఎన్నికైనట్లు వీరికి ఈ నెల 18, 19, 20 తేది లలో నూజివీడు లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పి.డి.ఇ.వి.నారాయణ తెలిపారు.

గ్రంథాలయల్లో ఆటల పోటీలు

విశాలాంధ్ర-పమిడిముక్కల: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నేడు విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పమిడిముక్కల మేడూరు గ్రంథాలయాలలో విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్ రన్నింగ్ తదితర అంశాలపై పోటీలు నిర్వహించారు.

వన సమారాధనలు సమైక్యతకు చిహ్నాలు

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ఎటువంటి అరమరికలు, తారతమ్యాలు, పేద గొప్ప తేడాలు లేకుండా సమైక్యతకు చిహ్నాలుగా వన సమారాధనలు జరుగుతాయని ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆధ్యాత్మిక, ధార్మిక సేవా తత్పరులు గోకరాజు గంగరాజు అన్నారు. మాదిగదాసు జాతీయ సంక్షేమ సంఘం (ఆంధ్రప్రదేశ్) వన సమారాధన సూరంపల్లి అడ్డరోడ్డులోని మాదాల శ్రీనివాసరావు తోటలో ఘనంగా జరిగింది. ఆయన మాట్లాడుతూ సంఘీయుల కులదైవం ఆలయ నిర్మాణానికి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తానని తెలిపారు.సంక్రాంతి సమయంలో హరిదాసుల వాగ్ధాటితో కూడిన ఈ కళ మన తెలుగువారి సంస్కృతిని తెలియజేస్తుందన్నారు. సమారాధనలు బంధుత్వాన్ని కలుపుకునేందుకు కూడా దోహదపడతాయన్నారు. సంఘీయులు గంగరాజు వారిని దుశ్శాలువతో సత్కరించి గౌరవించారు. సమారాధనకు విచ్చేసిన సంఘీయులు ఉదయం నుంచి పాటల, ఆటల పోటీలతో వేడుకగా ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. వన సమారాధన అనంతరం కార్యవర్గ సమావేశంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక నుంచి సంఘీయులు, ప్రతినిధులు హాజరయ్యారు. గౌరవ అధ్యక్షులుగా తాళ్లూరు విష్ణువు, అధ్యక్షులుగా మంగళగిరి రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులుగా తాళ్లూరి రాజా, మంగళగిరి అమర్నాథ్, పరిశిపాక సీనయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎంవిఎస్ఆర్ కె ప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా పసుపులేటి కళ్యాణ్, కోశాధికారిగా మంగళగిరి తాండవ కృష్ణ, సహాయ కోశాధికారిగా తాళ్లూరి లోకనాథ్ తదితర సభ్యులు ఎన్నికయ్యారు. ఎలక్షన్ అధికారులుగా మంగళగిరి బాబా, ఎం పార్థసారథిరావు, ఎమ్ కేశవన్ లు వ్యవహరించారు.

అధ్యాపక అభివృద్ధి శిక్షణ

విశాలాంధ్ర, మైలవరం : స్థానిక లక్కిరెడ్డి బాలరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల లో ఎలక్ట్రికల్స్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగ ఆధ్వర్యంలో సోమవారం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లో ఐదు రోజుల అధ్యాపక అభివృద్ధి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఎన్ ఐ టి ఆంధ్రప్రదేశ్ కు చెందిన డాక్టర్ శ్రీకాంత్ అల్లంశెట్టి హాజరై ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ రంగంలో ఏఐ, లాట్ వల్ల ఏర్పడుతున్న సాంకేతిక పరమైన మార్పులు,భవిష్యత్తు అవకాశాలు పరిశ్రమల్లో వీటి ప్రాముఖ్యతపై విలువైన సలహాలను సూచనలను తెలియజేశారు.ఏఐ ఆధారిత నియంత్రణ వ్యవస్థలు, లార్డ్ ఆధారిత స్మార్ట్ గ్రిడ్లు పవర్ సిస్టం లో డేటా వంటి ముఖ్య అంశాల గురించి శిక్షణ ఇవ్వబడుతుందని, ఈ మార్పులకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవా ల్సిన, అవసరాన్ని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కే అప్పారావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి రమేష్ రెడ్డి ఇన్చార్జి విభాగాధిపతి డాక్టర్ జి నాగేశ్వరరావు అధ్యాపకులు పరిశోధకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...

ఎఫ్‌సీటీసీని తక్షణమే సంస్కరించాలి

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్0: ప్రభుత్వాలు డబ్ల్యూహెచ్ఓ ఎఫ్‌సీటీసీ సీవోపీ11 సమావేశానికి సిద్ధమవుతున్నందున, ఇటీవల టాక్స్‌పేయర్స్ ప్రొటెక్షన్ అలయన్స్, తన గుడ్ కాప్ 2.0 చొరవ కింద నిర్వహించిన ఒక వెబ్‌నార్, ఆ ఒప్పందం యొక్క దిశపై చర్చను మళ్లీ మొదలుపెట్టింది. భారతదేశంలో, ప్రపంచవ్యాప్తంగా పొగాకు హాని తగ్గింపు గురించి చర్చలు పెరుగుతున్న నేపథ్యంలో, ఎఫ్సీటీసీ అసలు రూపకర్తలలో ఒకరైన డాక్టర్ డెరెక్ యాచ్, టీపీఏ అంతర్జాతీయ సహచరుడు, హాని తగ్గింపు వాది అయిన మార్టిన్ కల్లిప్, ఆధునిక విజ్ఞానం, ఆవిష్కరణల వాస్తవాలను ప్రతిబింబించేలా ఎఫ్‌సీటీసీని తక్షణమే సంస్కరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ఆ ఒప్పంద 20 ఏళ్ల చరిత్రను, దాని ప్రస్తుత దిశను పరిశోధించింది. ఒకప్పుడు ప్రపంచవ్యాప్తంగా ధూమపానం రేటును తగ్గించడానికి ఒక విప్లవాత్మక ఫ్రేమ్‌వర్క్‌గా ఉన్న ఎఫ్‌సీటీసీ, లక్షలాది మంది ప్రాణాలను కాపాడగలిగే శాస్త్రీయ, సాంకేతిక పురోగతులకు అనుగుణంగా మారడంలో విఫలమైందని ఇద్దరు వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఒప్పందాన్ని స్థాపించిన వారు దాని దిశ గురించి ఆందోళన వ్యక్తం చేస్తున్నారంటే, ఎఫ్‌సీటీసీ దాని లక్ష్యం నుండి చాలా దూరం పయనించిందని స్పష్టమవుతోందని వారు పేర్కొన్నారు.

విశాలాంధ్ర
మంగళవారం | 18 | నవంబరు | 2025

వీధి కుక్కలతో అనేక సమస్యలు : వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : వీధి కుక్కలకు సంబంధించి సుప్రీంకోర్టు మార్గదర్శకాలను స్వాగతిస్తున్నప్పటికీ, వాటిని ఆచరణలో పెట్టే విషయంలో అనేక సవాళ్లు ఉన్నాయని ఇండియన్ యూనివర్సిటీ జీవకారుణ్యం సంస్థ ప్రతినిధులు తెలిపారు. సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో వీధి కుక్కలకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల అమలు తీరుపై ఇండియన్ యూనివర్సిటీ జీవకారుణ్యం సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జీవకారుణ్య అశ్రమం నగర ఛైర్మన్ మురాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బర్త్ కంట్రోల్ ఆపరేషన్లు కూడా ఎస్ఒపి ప్రకారం అత్యంత జాగ్రత్తగా చేయాలని, ఆపరేషన్ సరిగా జరగకపోవడం వల్లే చాలా సమస్యలు వస్తున్నాయని అన్నారు.ప్రభుత్వం ఈ మార్గదర్శకాలను అమలు చేసే విషయంలో నిధులు, వసతుల కల్పనపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు రావాలని ఇండియన్ యూనివర్సిటీ జీవకారుణ్యం సంస్థ తరుపున కోరారు. సుప్రీం మార్గదర్శకాలను స్వాగతిస్తున్నప్పటికీ, ఆచరణలో పెట్టే విషయంలో అనేక సవాళ్లు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుక్కలకు ఆపరేషన్లు పూర్తయ్యాక, వాటిని తరలించడానికి షెల్టర్లు ఎక్కడా లేవు అని అన్నారు. కుక్కలకు కల్పించాల్సిన ఐదు రకాల స్వేచ్ఛలు ఆహారం, వైద్యం, సురక్షిత ఆశ్రయం, స్వేచ్ఛగా జీవించడం కల్పించాలంటే, వాటి దాణా, వైద్య సౌకర్యాలకు భారీగా ఖర్చు చేయాల్సి ఉంటుందని అన్నారు. బర్త్ కంట్రోల్ ఆపరేషన్లు కూడా ప్రకారం అత్యంత జాగ్రత్తగా చేయాలని, ఆపరేషన్ సరిగా జరగకపోవడం వల్లే చాలా సమస్యలు వస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఈ మార్గదర్శకాలను అమలు చేసే విషయంలో నిధులు, వసతుల కల్పనపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు రావాలని ఇండియన్ యూనివర్సిటీ జీవకారుణ్యం సంస్థ ప్రతినిధులు ఇందిరా,అరుణ,డాక్టర్ హిమబిందు,శిరీష సుశ్రాతి,రావూరి రాజ్యలక్ష్మీ కోరారు.

ఐక్య సెమీక్రిస్మస్‌కు ప్రణాళిక

విశాలాంధ్ర-పెదపారుపూడి : సి బి సి ఎన్ సి ఉయ్యూరు ఈస్ట్ %డ% వెస్ట్ ఫీల్డ్ బాప్టిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో ఐక్య సెమీ క్రిస్మస్ నిర్వహించడానికి సమావేశం ఉయ్యూరు ఐలో బెన్నెట్ చర్చ్ ఆవరణలో ఐదు నియోజకవర్గాల పరిధిలోని సంఘ పెద్దలతో సమావేశం నిర్వహించినట్లు ఉయ్యూరు వెస్ట్ ఫీల్డ్ అధ్యక్షుడు, వెంట్రప్రగడ పాస్టర్ డాక్టర్ రెవరెండ్ తిరివీధి పీటర్ ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ కార్యదర్శి కొమ్ము సువర్ణ రాజు ,సి బి సి ఎన్ సి ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పచ్చిగల దేవనందరావు, ఎం ఈ ఎఫ్ ఉమ్మడి కృష్ణాజిల్లా గౌరవ అధ్యక్షుడు రావెళ్ల వరుణ కుమార్, అరుంధతి బంధు సంక్షేమ సేవ మండలి రాష్ట్ర అధ్యక్షుడు పెదపూడి కాంతారావు, సంఘ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

సహస్ర పార్థివేశ్వర శివలింగార్చన

విశాలాంధ్ర-చల్లపల్లి : కార్తీకమాసం సందర్భంగా పాగోలులోని శ్రీకైవల్యాశ్రమ మందిరం లో కైలాస యంత్ర ప్రస్తార సహస్ర పార్థివేశ్వర శివలింగార్చన కార్యక్రమంలో వైభవంగా జరిగింది. విద్యాసాగర్ గురూజీ పర్యవేక్షణలో విజయవాడకు చెందిన పిరాట్ల సాయికుమార్ శర్మ. ఆనంద్లు శాస్త్రోక్త %శీ%గా శివలింగార్చన జరిపించారు. మట్టితో తయారుచేసిన శివలింగాలను ప్రత్యేకపీఠంపై అమర్చి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పాగోలు ఎంపీటీసీ, ట్రస్టీ మేకా సత్యనారాయణప్రసాద్ (బంగారుబాబు) దంపతులు, ట్రస్ట్ సభ్యులు చాపరాల గాంధీప్రసాద్ దంపతులతోపాటు పలువురు దంపతులు, భక్తులు శివలింగార్చనలో పాల్గొని పూజలు చేశారు. కార్తీకమాసం చివరి సోమవారం కావటంతో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రాచీన శైవక్షేత్రం నడకుదురు శ్రీపృధ్వీశ్వరస్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. లక్ష్మీపురంలో శ్రీదుర్గా పార్వతీసమేత సోమేశ్వరస్వామివారికి అభిషేకాలు, విశేష పూజలు చేశారు. చల్లపల్లిలోని శ్రీఅన్నపూర్ణాసమేత కాశీవిశ్వేశ్వరస్వామివారిని పెద్దఎత్తున భక్తులు దర్శించుకుని పూజలు చేశాయి. శివాలయాలకు పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు ఆలయాల ఆవరణలో దీపారాధనలు చేశారు.

వేము సాహితీ సాంస్కృతిక సేవాసంస్థ రజతోత్సవ వేడుకలు

వేడుకల్లో యేమినేని వెంకటరమణకు 'సృజనసామ్రాట్' బిరుదు ... సాహితీవేత్తలకు, కళాకారులకు సత్కారం

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్): బతుకు తెరువు కోసం ఎంతదూరమెళ్ళినా సొంత వూరును గుర్తుంచుకుని ఆ వూరి మేలు కోసం ఆరాటపడేవారు త్యాగమూర్తులవుతారని రిటైర్డు జనరల్ ఆఫ్ పోలీసు డి.కనకరత్నం అన్నారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం లో ఐఆర్ఇఎఫ్ కాలేజీ ఆవరణలో ఆదివారం ఉదయం వేము సాహితీ సాంస్కృతిక సేవాసంస్థ రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా వచ్చిన డి కనకరత్నం (విశ్రాంత డి జీ పి) మాట్లాడుతూ%-% సాహిత్యం, కళలు సమాజాన్ని జాగృతం చేస్తాయన్నారు. ఇరవై ఐదు సంవత్సరాలుగా సాహిత్య, కళా సేవ చేస్తున్న వేము వందనం లాంటి వ్యక్తులు ఈ సమాజానికి చాలా అవసరమన్నారు. మరో అతిథిగా హాజరైన నవమల్లెతీగ మాసపత్రిక సంపాదకుడు కలిమిశ్రీ మాట్లాడుతూ%-% తీగ ఎదిగి ఎంత దూరమెళ్లినా పాదును మర్చిపోనట్లే వేము వందనం రాష్ట్రాలుదాటి వెళ్ళినా సొంత వూరిని, ఇక్కడి మనుషుల్ని గుర్తుంచుకుని ఏటా ఇక్కడికొచ్చి ఇక్కడి విద్యార్థినీవిద్యార్థులకు పాటలు, నృత్యాల పోటీలు పెట్టి వారికి బహుమతులివ్వడం అభినందించాల్సిన విషయమన్నారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులను, సాహితీవేత్తలను ఘనంగా సత్కరించారు. యేమినేని వెంకటరమణ రాసిన 'రమణీయం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. పుస్తక రచయిత యేమినేని రమణను 'సృజన సామ్రాట్ ' బిరుదుతో సత్కరించారు. యేమినేని వెంకటరమణ చెరుకుపల్లికి అతిచేరువలో వున్న యేమినేనివారిపాలెం కావడంతో ఈ ఉత్సవాల్లో పలువురు రమణను అభినందించారు. అనంతరం యేమినేని వెంకటరమణ మాట్లాడుతూ%-% తన సొంతగడ్డపై పురస్కారం అందుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. తనను గుర్తుపెట్టుకుని విజయవాడ నుండి ఆహ్వానించి సత్కరించినందుకు వేము సాహితీ సాంస్కృతిక సేవాసంస్థ వ్యవస్థాపకులు వేము వందనంకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆరుంబాక గ్రామసర్పంచి కామినేని కోటేశ్వరరావు, బాపట్ల జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్ పురుషోత్తం, చెరుకుపల్లి మండల విద్యాశాఖ అధికారి నవీన్ కుమార్, కావూరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కోదండరామ్, తదితరులు పాల్గొన్నారు. చెరుకుపల్లి చుట్టు పక్కల గ్రామాలకు చెందిన స్కూలు విద్యార్థినీ విద్యార్థులకు పలురకాల పోటీలు పెట్టి బహుమతులను అందజేశారు. కార్యక్రమాన్ని వేము సాహితీ సాంస్కృతిక సేవాసంస్థ వ్యవస్థాపకులు వేము వందనం అధ్యక్షతన నిర్వహించారు.

జేవియర్ (ఎక్స్‌ఏటీ) ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-విజయవాడ :- వివిధ మేనేజ్మెంట్ కోర్సుల్లో ప్రవేశానికి గాను నిర్వహించే భారతదేశంలోని అత్యంత విశ్వసనీయ మేనేజ్‌మెంట్ ప్రవేశ పరీక్షలలో ఒకటైన జేవియర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (ఎక్స్ఏటీ)- 2026 పరీక్ష కి దరఖాస్తు లు ఆహ్వానిస్తున్నట్టు ఆ పరీక్షా నిర్వాహకులు తెలిపారు. 2026 జనవరి 4న ఈ ప్రవేశ పరీక్ష జరుగుతుందని చెప్పారు. ఈ ఏడాది 2025 డిసెంబర్ 5 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. భారతదేశం అంతటా 250 కి పైగా ప్రఖ్యాత సంస్థలలో ఎంబీఏ / పీజీడీఎం కోర్సులను అభ్యసించాలనుకున్న విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎక్స్ఏటీ 2026 రిజిస్ట్రేషన్ ఇప్పటికే ప్రారంభమైందని, దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడం కూడా జరిగిందని చెప్పారు. ఆన్‌లైన్ ఫారమ్‌ను పూర్తి చేయడం, అవసరమైన పత్రాలను అప్‌లోడ్ చేయడం, పరీక్ష-నగర ప్రాధాన్యతలను ఖరారు చేయడం మరియు గడువుకు ముందే రుసుము చెల్లించడం చాలా అవసరం అన్నారు. ఎక్స్ఏటీ 2026 కి దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు గుర్తింపు పొందిన ఏదైనా విశ్వవిద్యాలయం నుండి ఏదైనా విభాగంలో కనీసం మూడు సంవత్సరాల వ్యవధి గల బ్యాచిలర్ డిగ్రీని కలిగి ఉండాలన్నారు. చివరి ఏడాది చదువుతున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. పూర్తి వివరాలకు అధికారిక వెబ్‌సైట్ ఎక్స్ఏటీ ఆన్లైన్ డాట్ ఇన్ xatonline.inను సంప్రదించవచ్చని, ఆ వెబ్సైట్ ద్వారా అభ్యర్థులు తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని చెప్పారు.

ఆహార భద్రత చట్టం అమలుపై

నిరంతర పర్యవేక్షణ

- చట్టం స్ఫూర్తితో అధికారులు అడుగులు వేయాలి

-విస్తృతంగా తనిఖీలు చేసిన ఆహార కమిషన్ ఛైర్మన్ విజయ ప్రతాప్‌రెడ్డి

విశాలాంధ్ర-విజయవాడ: జాతీయ ఆహార భద్రత చట్టం-2013 అమలుపై నిరంతర పర్యవేక్షణ ఉంటోందని ముఖ్యంగా ప్రజా పంపిణీ వ్యవస్థ, మధ్యాహ్న భోజనం కార్యక్రమాలపై దృష్టిసారిస్తున్నట్లు రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్ సీహెచ్.విజయ ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన జిల్లాలో విస్తృతంగా పర్యటించి క్షేత్రస్థాయిలో జాతీయ ఆహార భద్రత చట్టం అమలు తీరుతెన్నులను ప్రత్యక్షంగా పరిశీలించారు. చట్టం స్ఫూర్తికి అనుగుణంగా అధికారులు, సిబ్బంది అడుగులు వేసేలా మార్గనిర్దేశనం చేశారు. విజయవాడ అర్బన్ పరిధిలోని పటమటలో అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, చిన్నారులు, బాలింతలకు అందుతున్న పోషకాహారానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం కృష్ణలంకలోని పొట్టి శ్రీరాములు మునిసిపల్ హైస్కూల్‌ను సందర్శించి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా చిన్నారులకు అందించేందుకు ఆహారాన్ని సిద్ధం చేస్తుండగా సరుకుల నాణ్యత, మెనూ అమలును పరిశీలించారు. సింగ్ నగర్‌లోని ఎంకే బేగ్ పాఠశాలను కూడా తనిఖీ చేశారు. తిరువూరులోని బాలికల ఉన్నత పాఠశాలతో పాటు ఎస్సీ, బీసీ హాస్టళ్లను కూడా తనిఖీ చేశారు. మైలవరం నియోజకవర్గంలోని కుంటముక్కల గురుకుల పాఠశాల, వెలగలేరు హైస్కూల్‌ను కూడా సందర్శించి కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్ తదితరాలను పరిశీలించారు. విద్యార్థులతోనూ మాట్లాడారు.

క్షేత్రస్థాయి తనిఖీల్లో భాగంగా పౌర సరఫరాలు, ఐసీడీఎస్, విద్యాశాఖ, ఆహార భద్రత, లీగల్ మెట్రాలజీ తదితర శాఖల అధికారులతో ఆహార కమిషన్ ఛైర్మన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌వో ఎ.పాపారావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ టి.సతీష్ కుమార్, డీఈవో యూవీ సుబ్బారావు, ఐసీడీఎస్ పీడీ షేక్ రుక్సానా సుల్తానా బేగం తదితరులు పాల్గొన్నారు.